శ్రీ వి. విశ్వేశ్వరరావు: మొట్ట మొదటనుంచి మేము చెపుతూనే ఉన్నాము. ఆంధ్ర ప్రాంతంలో అయితే Panchayat Board President, తెలంగాణాలో సర్ పంచ్ ఉండాలని చెపుతున్నారు. ఈనాడు పంచాయతీ elections ఏ పద్ధతిలో అయితే జరుగుతున్నాయో ప్రభుత్వానికి తెలియనిదికాదు. పంచాయతీ elections జరిగినప్పుడు ఉండే రాజకీయ పరిస్థితులను ఆధారంచేసుకుని జరుగుతూ ఉంటాయి. అనేక సందర్భాలలో రాజకీయ కారణాలు అని గ్రామంలో ఉన్నటువంటి పెద్దలను, పెత్తందారులను బలపరచడము జరుగుతుంది. అటువంటప్పుడు వాళ్ళే ఈ పంచాయతీ సమితులకు కూడ సభ్యులుగా వేలడానికి చెప్పడం సరైనదికాదు. ఇంకొక provision లో "ఆ President పంచాయతీ సమితులలో పనిచేయకపోతే ఆతనిని తొలగించాలి" కూడ పెట్టారు. దీనిని బట్టి Panchayats Act ను కూడ encroach అయి ఆ Act లో ఉన్న section ను దీని ద్వారా చర్చచేయడానికి ప్రయత్నం [illegible] జరుగుతున్నది. ఈనాడు గ్రామాలలో జరుగుతున్న పరిస్థితులలో, రాజకీయ పెత్తందారులకే యిస్తూ మరల రాజకీయ పరిస్థితులనుబట్టి elections జరుగుతాయి. అటువంటప్పుడు ఆ [illegible] తొలగించడం సరైనది కాదని, ఆ elections లు కూడ జరుగుతాయని మా అభిప్రాయము. కాబట్టి మొత్తం ప్రభుత్వమే 35 నుండి 50 వరకు అని నిర్ణయించి ఆ 35 Constituencies ను నిర్ణయించి ఆ పద్ధతిలో [illegible]

ఎన్నికలు జరిపితే చాల తేలిక అవుతుందని మేము అభిప్రాయపడుతున్నాం. ఆ విధంగా చేస్తే డబ్బు ఎక్కువ ఖర్చు అవుతుందని ప్రభుత్వం చెబుతోంది. పంచాయతీ బోర్డు elections తో పాటే వీటిని కూడ జరిపితే డబ్బు ఎక్కువ ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు. పార్లమెంటుకు, శాసనసభకు, రెండింటికి ఒకేసారి elections జరుగుతున్నాయి. అదేవిధంగా పంచాయతీ బోర్డుకు, పంచాయతీ సమితులకు ఒకే పర్యాయం ఎన్నికలు జరిపినందువల్ల డబ్బు ఎక్కువ ఖర్చు కావలసిన అవసరంలేదు. వెనుకబడిన వర్గాలకు, వెనుకబడిన తరగతులకు ప్రాతినిధ్యం యింత ఉండాలని constitution లో ఒక provision ఉన్నది. వారికి కొన్ని reservations యివ్వడం జరిగింది కాని ఈ indirect elections వల్ల ఆ reservation పోయే ప్రమాదం ఉన్నది. అందువల్ల యిది సరైనది కాదని, దీనిని పూర్తిగా మార్చడానికి ప్రభుత్వం అంగీకరించాలని కోరుతున్నాను. దీనిని అంగీకరించినట్లయితే అందరికీ సమాన ప్రాతినిధ్యం యివ్వడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను ప్రతి గ్రామానికి ఒక్క మెంబరు ఉండాలని చెపుతున్నారు. దీనివల్ల 5 వేల జనాభా ఉన్న గ్రామానికి ఒక్కడే, 2 వేల జనాభా ఉన్న గ్రామానికి ఒక్కడే, 1000 మంది జనాభా ఉన్న గ్రామానికి ఒక్కడే, 500 మంది జనాభా ఉన్న గ్రామానికి ఒక్కడే representative గా వచ్చే అవకాశం ఏర్పడుతుంది. అలా కాకుండా జనాభాను బట్టి ప్రాతినిధ్యాన్ని నిర్ణయించాల్సిన అవసరం ఉన్నదని, ఆ విధంగా చేసినప్పుడే ప్రజాప్రతినిధులుగా రావడానికి వీలు ఉంటుందని మంత్రిగారికి మనవి చేస్తూ దీనిని అంగీకరించాలని వారిని కోరుతున్నాను.

Sri Ch. Rajeswar Rao (Choppadandi) : Sir, I beg to move :

"For the existing Sub-Clause (1) of Clause 4, substitute the following :

(i) Determining the number of the members :

(a) The Government shall by notification determine the number of the members of each Panchayat Samithi, ranging from 40 to 60.

(b) The Government shall reserve seats for women, Scheduled Castes, Schedule Tribes according to the rules prescribed.

(ii) Every Panchayat Samithi shall be distributed into constituencies, having population from 1000 to

2000 or more based on the seats allotted by the Government to each such Panchayat Samithi.

(iii) The member in each constituency shall be elected by the adult voters of the constituency through secret ballot."

Mr. Speaker : Amendment moved.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, పంచాయితీబోర్డు అధ్యక్షులనే సమితి సభ్యులుగా చేయాలని ఈ బిల్లులో ఉన్నది. సమితిప్రాంతాన్ని కొన్ని సమానమైన భాగాలుగా చేసి, అక్కడనుంచి ప్రతి గ్రామానికి గాని లేక రెండు గ్రామాలకు కలిపిగాని direct election ద్వారా సమితి సభ్యులను తీసుకోవాలని మేము సవరణ ప్రతిపాదించాము. మంత్రిగారు సమాధానం చెపుతూ ప్రతితడవ direct ఎన్నికలు జరపడం అంటే అది కేవలం ప్రచారానికి ఉపయోగపడుతుంది గాని వేరే ఏమి లాభం లేదని చెప్పారు. మేము కేవలం ఎన్నికలను dogmatic గా తీసుకుని చెప్పడం లేదు. జాతీయవికాసం అన్నప్పుడు ఆ వికాసానికి అవసరమైన cadre తరిఫీదు కావాలి. పంచాయితీ అధ్యక్షులను ఎన్ను కొన్ని తరువాత ఆ అధ్యక్షులనే బ్లాక్ సమితులలో, పంచాయితీ సమితులలో, జిల్లాపరిషత్తులలో క్రిందనుంచి పైవరకు ఒకే cadre ను promote చేసుకుంటూ పెళ్ళిబుల్లయితే వాళ్ళవరకే మనయొక్క కార్యక్రమాలు పరిమితం అయి పోతాయి. గ్రామసీమలలో బహుముఖాభ్యుదయ జాతీయవిస్తరణ కార్యక్రమాలు వ్యాప్తి చేయాలి. కనుక అక్కడక్కడ కొత్త cadre ను తయారుచేసి, వాళ్ళకు ఆ యా బాధ్యతలను నిర్ణయించినట్లయితే కార్యక్రమాలు అమలు పరచడానికి అవకాశం ముంది. తరువాత సమితుల ఫెవెల్ లో గాని, జిల్లాపరిషత్తుల ఫెవెల్ లో గాని, వివిధ సంస్థల మధ్య, కార్యకర్తల మధ్య సమన్వయం చేకూర్చుటకు ప్రభుత్వం తగు ఏర్పాటు చేసినట్లయితే నైపుణ్య ఎన్నికల ద్వారానే కొత్త cadre తయారవుతుంది. ఇది కార్యరంగములో నైక్రమంగా ఆనేక కార్యక్రమాలు నిర్వహించడానికి ఉపయోగపడుతుందని బలవంతంగా మెజారిటీరూలు తన నిర్ణయంలో చెబినది. కార్యకర్త ఆవశ్యకాన్ని కొత్త కొత్త నిర్మాణాలు, అభివృద్ధి కార్యక్రమాల అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ సవరణను అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి : అధ్యక్షా, ఇప్పుడు పంచాయితీ సమితులకు ప్రత్యక్ష ఎన్నికలు జరుగుతాయా? పరోక్ష ఎన్నికలు జరుగుతాయా? ఎన్నికల ప్రక్రియ ఎలా జరుగుతుంది అనేది స్పష్టమైన సమాధానం చెప్పవలసిన విషయం. ఆది ఇవ్వకుండా ప్రధాన మైన సమస్య మీకు తెలియదు. పంచాయితీబోర్డు అధ్యక్షులు పరోక్షంగా సమితి

సభ్యునిగా చేర్చుకొనడం జరుగుతుంది. ఆ విధంగా చేర్చుకున్న తరువాత ఏ కారణంచేతనైనా అతను పంచాయితీ సమితిలో సభ్యుడుగా ఉండేందుకు అంగీకరించబడకపోతే ఏ purpose కొరకు అతను ఎన్నుకోబడ్డాడో, ఆ పంచాయితీ అధ్యక్షపదవినుండి కూడా తప్పుకోమనడం తరువాత క్లాజులలో ఉన్న అంశం. ఎప్పుడైతే పంచాయితీబోర్డు అధ్యక్షునికి పంచాయితీ సమితిలో సభ్యత్వం యిస్తున్నామో, అప్పుడు పంచాయితీసమితి కార్యకలాపాలు ముఖ్యంగా ఖాళించి, పంచాయితీబోర్డు కార్యకలాపాలు మరచిపోతున్నామన్నమాట. ఎందుకంటే - పంచాయితీ సమితిలో సభ్యత్వం తాను అంగీకరించకపోతే పంచాయితీ తాలూకు అధ్యక్షపదవి కూడా పోతుందని అందులో చెప్పారు కాబట్టి. ప్రెసిడెంటు గ్రామ పంచాయితీకి ఏ purpose కొరకు ఎన్నిక అయ్యాడో దానిని నెరవేర్చుటకు అతనికి అవకాశం యివ్వాలి. నిజంగా ఒక గ్రామంనుండి పంచాయితీసమితి ప్రతినిధి కావలయునని ప్రభుత్వం కోరినట్లయితే గ్రామ ప్రజలు పంచాయితీ తరపున ఒకరిని ఎన్నుకొనే అవకాశం కల్పించాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అందువలన ఈ రోజున అతిప్రధానమైన సమస్య ప్రత్యక్ష ఎన్నికలా పరోక్ష ఎన్నికలా అనేది కాదని చెబుతున్నాను. పంచాయితీసమితులు నిర్వహించవలసిన విధులు, భాధ్యతలు విడిగా కేటాయించాలి. అదేవిధంగా పంచాయితీల విధులు, భాధ్యతలు కూడ కేటాయించి చూపాలి. ఆ విధంగా చేసినతరువాత అందులోని Office-bearers ను, Members ను విడివిడిగా మానుకొనడానికి ప్రయత్నించాలి. Over-lapping of the franchise ఎన్నడూ పనికిరాదు. ఒకే వ్యక్తికి అన్ని రకాల భాధ్యతలు అప్పగించడం వికేంద్రీకరణ విధానమును పరిపూర్ణ ప్రతిపత్తిక కాదు. నిజమైన వికేంద్రీకరణము ఆచరణలోకి రావాలంటే - వ్యక్తుల విధులు, భాధ్యతలు విడివిడిగా చూపాలి. ఏ purpose కొరకు ఆ వ్యక్తి ఎన్నుకోబడ్డాడో ఆ purpose ను పూర్తిగా నిర్వహించడానికిగాను అతనికి అవకాశం యివ్వాలి. ఈ విధానమును గమనిక అనులు తరుపకథోయి సభ్యులు మీ మనుకులే ఉన్నారు. నా భయమల్లా, ఆమనుషులు పెత్తనం చెలాయిస్తున్నారనీ, పంచాయితీకి ఎన్నుకోబడిన అధ్యక్షుని పంచాయితీ భాధ్యతలను పెరవేర్చుకోనిచ్చి పంచాయితీ సమితికి ప్రత్యక్ష ఎన్నికద్వారా వేరొక ప్రతినిధిని కేర్పుకొనే అవకాశం కల్పించాలని నేను కోరుతున్నాను.

శ్రీ కె. కొదండరామ్మ రెడ్డి : అధ్యక్షా, ఒకవేళ పంచాయితీ అధ్యక్షుడు సమితిలో సభ్యత్వాన్ని వద్దనుకుంటే ఆయనని పంచాయితీ అధ్యక్ష స్థానమునుండి తొలగించే విధంగా చట్టంలో ఏమైనా క్లాజు ఉందా, లేదా చూడాలి.

అక్రమము, అన్యాయము అయినదని మనవి చేస్తున్నాము. ఎందుకంటే - పంచాయితీ అధ్యక్షుడుగా అతనిని ఎన్నుకున్న purpose వేరు. గ్రామ ప్రజలందరిచేత, ఒక ప్రత్యేకమైన చట్టము క్రింద, ఒక ప్రత్యేకమైన కార్యక్రమము కొరకు ఆయన ఎన్నుకోబడ్డాడు. అటువంటి వ్యక్తిపై ఈ బిల్లుప్రకారము అదనంగా మరొక బాధ్యతను పెడుతూ, ఆ బాధ్యతను గనుక అతను నిర్వహించక పోతే - ఏ బాధ్యతకొరకు అతను ఏకగ్రీవంగా ఎన్నుకొనబడతాడో దానినుండి తొలగించబూనడం ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రవర్తించడమే అవుతుంది. ఈ విధంగా చేయబూనడం ప్రజాస్వామ్య సిద్ధాంతానికే విరుద్ధంగా ఉంటుందని ఈ క్లాజు వ్యాయమైనది కాదని తెలుపుతున్నాము.

శ్రీ ఎ ఎరుకునాయుడు (సాలూరు - జనరల్) : అధ్యక్షా, దీనికి legal implication ఏమంటే—పంచాయితీ అక్షరక్రింద అతను elect అవుతున్నాడు ఇక్కడ జిల్లా పరిషత్తు అక్షరక్రింద ప్రత్యేకంగా తీసుకొనబోతున్నారు—

మిన్టర్ స్పీకర్ : ఇంకా పంచాయితీబోర్డు ప్రెసిడెంటువరకు రాలేదుగా! ఇప్పుడు మన ఎదుట వున్నదల్లా పంచాయితీ సమితియొక్క formation కు సంబంధించిన సమస్య. దానికి ఒక పద్ధతి పెట్టారు ప్రభుత్వంవారు. ప్రత్యక్ష ఎన్నికలా, పరోక్ష ఎన్నికలా, అనేది సమస్య.

శ్రీ ఎ. ఎరుకునాయుడు : అయితే పంచాయితీ అధ్యక్షుడు—

మిన్టర్ స్పీకర్ : అధ్యక్షుని గురించికాదు ముందు. మెంబర్సు గురించి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Proviso 4 (i) గురించి వారు మాట్లాడుతున్నారు.

మిన్టర్ స్పీకర్ : సవరణలో అది లేదే! Direct election గురించిన విషయమిప్పుడు అయిపోయింది. ఆతరువాత అది మాట్లాడాలి.

శ్రీ వి. ఎల్లారెడ్డి (ఖమ్మంధం) : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సవరణ. Direct election వలన ఎంతవరకు ప్రయోజనం వుంటుందో మీరే ఆలోచించవలసి యున్నది. ఇంతకుముందు ఒక పరిదర్శనముతో మంత్రిగారు కొన్ని బిల్లును ప్రవేశపెట్టారు గనుక చెపుతున్నాము. మన జిల్లా పరిషత్తులు అన్నాము. వారు District Councils అన్నారు. వాయ District Councilకు direct election పద్ధతిని ప్రవేశ పెట్టారు. ఇక్కడ మాట్లాడం మేము. కేవలం పంచాయితీ సమితులకు direct election పెట్టడం వలన మనకు వచ్చే నష్టాలు, ప్రత్యక్ష ఎన్నికలు పెట్టడంవలన ప్రజలలో ఉత్పన్నమయ్యే కొన్ని ఇబ్బందులను మంత్రిగారు దృష్టిలో పెట్టుకోలేదు. అందుకనే మనం

ప్రజలయొక్క సహకారాన్ని పొందగలము. ఈ ముఖ్యవిషయాన్ని మంత్రిగారు అంగీకరించవలయునని నేను కోరుతున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి : అధ్యక్షా ! దీనితోకాటు 27 వ amendment కూడా కలిపితే బాగుంటుంది.

Mr. Speaker : Yes.

Sri B. Sreerama Murty : Sir, I beg to move :

"For sub-clause (i) and proviso (a) of clause (4), substitute the following :

'That the Samithi area shall be delimited into convenient and compact Blocks on a uniform pattern for the purpose of carrying on elections of members of the Samithi representing the area'."

Mr. Speaker : Amendment moved.

శ్రీ బి. శ్రీరామమూర్తి : దీనికి సంబంధించి రెండు వాక్యాలు చెప్పవలసి వుంది. ఈవాడు పంచాయితీలన్నీ uniform గా—ఒకే సైజులోలేవు. అన్ని పంచాయితీలలో జనాభా ఒకేవిధంగా వుండే అవకాశంలేదు. పంచాయితీల ఆదాయ వ్యయాలు చూచినప్పటికీ అన్ని పంచాయితీలు uniform గా వుంటాయనడానికి వీల్లేదు. ఒకచోట పాతిక వేలమంది జనాభా వున్న పంచాయితీనుండి ఒక అభ్యర్థిని ఎన్నిక అయితే, 15 వందల జనాభాగల పంచాయితీనుండి అభ్యర్థిని యింకొకరకంగా ఎన్నిక అయ్యే అవకాశ ముంది. ఈవిధంగా వివిధరకాలు ఎన్నిక అయే అవకాశంవుంది. ఈవిధంగా కాకుండా పంచాయితీ వీరియా ఆంశతీని కలిపి uniform size వుండేట్లుగా కొన్ని constituencies క్రింద delimit చేస్తే ఒక్కొక్క constituency నుండి ప్రత్యక్ష ఎన్నికలద్వారా ప్రతినిధులు వచ్చే అవకాశం కలిగేవిధంగా వుంటుంది. దీనివలన మూడు ప్రయోజనాలు కలుగుతాయని మేము భావిస్తున్నాము. మొదటిది యీ పంచాయితీ విస్తీర్ణం. రెండవది—direct గా ప్రజలనుండి యీ purpose కొరకు ఎన్నుకున్న వారినుండి పంచాయితీ పనులకు జనాభా కార్యక్రమ అమలుచేయడంలో ప్రజలసహకారం కలుగుతుంది. మూడవది—ఏ ప్రధాన కార్యక్రమ కొరకు పంచాయితీ అధ్యక్షుడు ఎన్నిక అవుతాడో ఆకార్యక్రమం పూర్తిగా అమలుజరిగే ఎటువంటి కార్యక్రమ కాలపరిమితి ఎన్నిక అయినవారు ఆకాలపరిమితిలోపల ఏవిధంగానూ రాజీనామా యివ్వడానికి వీలులేకుండా disqualification కలగని విధంగా చట్టంలో వుండాలి. ఈ మూడు ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని మేము సవరణ చేయడంగాని, గ్రామ పంచాయితీ పరిధిలో సంకలన delimit చేయడానికి వీలుగా మార్పు చేయడానికి

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move :

"For clause 4, substitute the following :

'Every Panchayat Samithi shall consist of the members elected directly by the electorate as per the Peoples Representation Act as notified by the Government in each district'."

Mr. Speker : Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇదివరకు జిల్లాబోర్డులు పరాసరి ఎన్నికలద్వారానే వచ్చాయి. ఇప్పుడు మైసూరురాష్ట్రంలో blocks పెట్టకుండా తాలూకా కమిటీలని, Development Boards అని పర్యవచారు. Peoples Representation Act ప్రకారం ఉన్న voters నుంచే direct గా ఎన్నుకోబడిన వారినే ఆయా కమిటీలలో సభ్యులుగా చేయాలని వారు నిర్ణయించారు. అందువల్ల, నేను చెప్పేదేమీ కొత్తదికాదు. ఇండియాలోని ఒక భాగమైన మైసూరులో decentralization చేయటం జరిగింది. Peoples Representation Act ప్రకారం Constituencies ను ప్రభుత్వమే నిర్ణయించి చూలికాబట్టి మనంకూడ ఆ విధంగా చేయాలని నేను ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటరామరాజు : ఎల్లారెడ్డిగారి సవరణలో ఉన్న ముఖ్యమైన విషయం శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి అర్థంకానిదికాదు. వారికి సూక్ష్మంగానే అర్థం అవుతుంది. దీనివల్ల రెండు సమస్యలను పరిష్కారం అవుతాయి. ఒకటి, 20, 25 మేల జనాభాఉన్న మేజర్ పంచాయతీలలో కూడ block areas ఉంటాయి. అక్కడనుంచి ఒకే రిప్రజెంటేటివ్ ఉంటాడు. అందువల్ల రెండువేల, 1500 జనాభాఉన్న పంచాయతీలలో 10, 12 రెట్లు ఉండే పరిస్థితులలో కూడ ఒక రిప్రజంటేటివ్ నే తెచ్చి యీ సమస్యను పరిష్కరించడం సక్రమమైనదికాదు.

రెండవది, decentralization కు ప్రాధాన్యతగా మనం యీ పద్ధతిని ప్రారంభిస్తున్నాము. ఇది ఒక మహత్తర విషయమని రెండంభిప్రాయాలు చెప్పుకొన్నాము. ఇటువంటి సందర్భంలో equality ని maintain చేయాలి కనుక ఏయే తేడాలు ఎంతెంతవుండాలని నిర్ణయించడం కష్టం. అందుకే ఈ విధంగా మేనిటరింగ్ చేసి వచ్చే సంవత్సరంలో amendments చేయడానికి మంచి ప్రయత్నం చేయవచ్చునని భావిస్తున్నాను. ఇటువంటి సమస్యలు blocks ని ఏర్పాటుచేయడంలోనూ వచ్చాయి. ఇటీవల సుప్రీంకోర్టు యీ విషయాన్ని మళ్ళా పరిశీలించి మళ్ళా ఏమో మార్పులు చేయవలసిందని అడిగినట్లున్నది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అధ్యక్షా, దీనిపైన అనేకసార్లు చర్చజరిగింది. నేను మొన్న ప్రతిపాదించేటప్పుడు, తరువాత reply ఇచ్చేటప్పుడు కూడ యీ విషయం చెప్పాను. ఎల్లారెడ్డిగారు కేరళ విషయం చెప్పారు ఆ విషయం District Councils విషయం వచ్చినప్పుడు మాట్లాడదాము. కేరళలో పంచాయతీ సమితులు లేవు. తాలూకా level లో తహశీల్దారి ఘనానికి నిఘార్సుచేయడానికి ఒక body ని ఏర్పాటుచేశారు. దానిసంగతి మనకిప్పుడు అనవసరం. District Councils విషయం వచ్చినప్పుడు చెబుతాను.

పంచాయతీల జనాభా ఒకచాంట్లో 4 వేలు ఉంటుంది, ఇంకొకచోట 5, 6 లేక 7 వేలు కూడ ఉండవచ్చు. మన శాసనసభ విషయం తీసుకొంటే, లక్ష, ఏబది వేల జనాభాకు ఒక మెంబరు ఉన్నారు ఒకచోట లక్షకు ఒక మెంబరు ఉన్నారు. మరొకచోట 2,50,000 కు ఒక మెంబరు ఉన్నారు.

శ్రీ ఏ. వెంకటరామారాజు : 2,50,000 కు ఒక మెంబరు ఎట్లా ఉంటాడు?

మిస్టర్ స్పీకర్ : Direct గా మంత్రిగారిని అడిగి disturb చేయవద్దు. కావాలంటే, నన్ను అడిగితే permission ఇస్తాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, Reserved seat ఉన్నచోట 2,50,000 జనాభాకు ఎన్నిక కావాలికదా! పక్కలు ఇద్దరైనా, ఒక్కరైనా అంతమంది ప్రజలను ఎన్నిక కావాలి. కాబట్టి మనం institution ను చూడాలి. జిల్లాల విషయం మాదిరి 50 లక్షల జనాభా ఉన్నవి ఉన్నాయి. 25 లక్షలు, 15 లక్షలు, చివరకు 5 లక్షలు జనాభా కలిగిన జిల్లాలు కూడ ఉన్నాయి. కాబట్టి మనం ఏమీ చేయలేము. వారు యీ proviso గురించి చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : అప్పుడు Proviso question లేదు. Direct election పెడతారా, లేదా అనేది చెప్పండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : లేదు.

Mr. Speaker : I am putting all the amendments seeking direct elections, to the vote of the House.

The question is :

"For the existing Sub-Clause (1) of Clause 4, substitute the following :

(i) Determining the number of Members :

(a) The Government should by notification determine the number of members of each Panchayat Samithi, ranging from 35 to 50."

(b) The Government sh ould reserve seats for women, Scheduled Castes and Scheduled Tribes according to rules prescribed.

(ii) Every Panchayat Samithi should be distributed into constituencies having population from 1500 to 2000 or more based on the seats allotted by Government to sach such Panchayat Samithi.

(iii) The Member in each constituency should be elected by the adult voters of that constituency, the voters' list being that of the Legislative Assembly, through secret ballot'."

"For the existing Sub-Clause (1) of Clause 4, substitute the following:

(i) Determine the number of the Members:

(a) The Government shall by notification determine the number of the Members of each Panchayat Samithi, ranging from 40 to 60.

(b) The Government shall reserve seats for women, Scheduled Castes, Scheduled Tribes according to the rules prescribed.

(ii) Every Panchayat Samithi shall be distributed into constituencies, having population from 1000 to 2000 or more based on the seats allotted by the Government to each such Panchayat Samithi.

(iii) The member in each constituency shall be elected by the adult voters of the constituency through secret ballot'."

"For Sub-Clause (1) and proviso (a) of Clause 4, substitute the following:

'That the Samithi area shall be delimited into convenient and compact Blocks on a uniform pattern for the purpose of carrying on elections of members of the Samithi representing the area'."

"For Clause 4, substitute the following:

'Every Panchayat Samithi shall consist of the Members elected directly by the electorates as per the Peoples Representation Act as notified by the Government in each district'."

The amendments were negatived.

Sri G. Yellamanda Reddy demanded a poll and the House divided

Ayes : 46 Noes : 87

The amendments were negatived.

Sri Ch. Rajeswara Rao : Sir, I beg to move :

"For the existing sub-clause (1) and (ii) of clause 4 (1) substitute the following :

"The members of each Panchayat Samithi shall be elected from an electoral college formed by all the elected members of village Panchayats and the Town Committees within the area of that Panchayat Samithi, by secret ballot and the method of proportional representation"."

Mr. Speaker : Amendment moved.

[illegible] Electoral College [illegible] Head quarters [illegible] proportional representation [illegible] Proportional representation [illegible]

చులకనగా మాట్లాడేవారు కాదు. ఈ పద్ధతివల్ల రాజకీయ మైనార్టీ అన్నంటికి వారికి ఉన్న బలాన్ని అమపరిచి ప్రాతినిధ్యం కల్పించడం, వారి సహకారాన్ని guaranteed గా పొందడం జరుగుతుంది. దీనిని సాధించాలంటే ప్రజాస్వామ్య చరిత్రలో ఈ సూత్రం తప్ప వేరే సూత్రం కనబడదు. Electoral College ని ఏర్పరచి దామాషా పద్ధతిని ఎన్నిక జరిపించినట్లయితే అన్ని పార్టీల సహకారం లభిస్తుంది; ప్రజలలోని సృజనాత్మక శక్తి, చోరవ నిర్మాణకార్యక్రమాలకు ఉపయోగపడతవి. నిన్న మంత్రిగారు మాట్లాడుతూ ఆర్థికపరమైన మైనార్టీలకు కూడా స్థానం ఇవ్వవచ్చునని చెప్పారు. అటువంటి దయాదాక్షిణ్యాలతో పనిలేదు. దేశం కాంగ్రెసువారిది మాత్రమే కాదు; జనసామాన్యం, కాంగ్రెసు పార్టీ నాయకత్వంలోనే లేదు. ప్రతిపక్షాలు రోజురోజుకు బలపడుతున్నాయి. ఆచరణలో విరుద్ధకార్యక్రమాలు నియమనంగా కావాలంటే నా సవరణలో సూచించిన పద్ధతిని అమలు చేస్తే బాగుంటుంది. నా సవరణను అంగీకరించాలని కోరుతున్నాను. నా సవరణను నిరాకరించినట్లయితే, ప్రతిపక్ష సహకారాన్ని నిరాకరించినట్లు, ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధికి చేసే నిర్ణయిక కార్యక్రమాన్ని విరాకరించినట్లు అవుతుందని మనవి చేస్తున్నాను.

Sri G. Yellamanda Reddy: Sir, I beg to move:

"For the existing sub-clause (i) and (ii) of clause 4 (1) substitute the following:

"The members of each Panchayat Samithi should be elected from an electoral college by all the elected Members of the Panchayats within the area of that Panchayat Samithi by secret ballot and by proportional representation".

Mr. Speaker: Amendment moved.

శ్రీ జి. యల్లమందారెడ్డి: అధ్యక్షా, ఈ చట్టంను సైద్ధాంతికంగా ఎన్నికలు స్వీకరించాము. ఎలాగైతే మండలి ప్రతిపక్షాలు ఉండకూడదని, ఒక పార్టీవారే ఎన్నికలలో [illegible] ఉండాలని [illegible] వారి ఎన్నికలలోకూడా [illegible] ఉండాలని [illegible] ప్రజాస్వామ్యంలో [illegible] ఉండాలి. ఎన్నికలు [illegible] ప్రజాస్వామ్యంలో [illegible] ఉండాలి. [illegible] ఎన్నికలలో [illegible] ఉండాలి. [illegible] ఎన్నికలలో [illegible] ఉండాలి. [illegible] ఎన్నికల

లలో తమ బలాన్ని ఆర్థికస్థోమతును ఉపయోగించుకుని ఎన్నిక అయినవారు. రహస్య బాలటులేకుండా అనాగరికమైన పద్ధతిని ప్రవేశపెట్టి ఆ పునాదిపై అధారపడి కట్టిన భవనం సరియైనది కాదని ప్రతిపక్షం వాదిస్తోంది. ఈ పద్ధతి వల్ల ఖర్చుకూడా అంతగా కాదు. మంత్రిగారు సూత్రీకరణం చేశారు - ఈ పద్ధతి ఎవరికి తెలియదని, కళ్ళుమూసుకుని ఎక్కడకో పోతున్నామని. వివరాలన్నీ తెలిసినా తెలియకపోయినా, ఈ పద్ధతిలో ఇమిడి ఉన్న గొప్ప భావం అందరకు తెలుసు. ఇది అమలు చేయడానికి సభ్యులందరికి గణితశాస్త్ర పాండిత్యం అక్కరలేదు. వోటుచేయవలసిన పద్ధతితెలిస్తే చాలును. Returning Officer calculations అన్నీ చేస్తాడు. ఇది సమంజసమైన విషయం. అందరికి ప్రాతినిధ్యం కల్పించే విషయం. ఈ సవరణను అంగీకరించాలని కోరుతున్నాను.

Sri Vavilala Gopalakrishnayya: Sir, I beg to move:

"For clause 4, substitute the following :

'Every Panchayat Samithi shall consist of the members elected by the members of the Panchayats or Town Municipalities as the case may be among themselves by single transferable vote with proportional representaiion'."

Mr. Speaker : Amendment moved.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, బల్వంతరాయి కమిటీ రిపోర్టును వేదంగా ప్రమాణంగా తీసుకుంటున్నాము. అందులో రెండవ భాగంలో local development in various countries అని వ్రాశారు. అందులో స్వీడన్ దేశం గురించి ఇట్లా వ్రాశారు.

"The communes are administered through a council consisting of 15 to 20 members in the case of rural communes and 20 to 60 in the city and provincial communes. The members who are called delegates are elected for 4 years by citizens of above 21 years who are not under some form of guardianship. The elections are held on proportional representation basis almost always on party lines. Experience has shown that political difference has not prevented a member from cooperating in most local matters for common good. The chairman of the council is elected by the members from amongst themselves."

ఈ మాటలు చదివినట్లే రహస్య [illegible] గురించి చెప్పవలసిన [illegible]

మూలముగా ముందుకువచ్చినవారు. అక్కడ సాధ్యమైనది మనకు సాధ్యం కాక పోదు. కాంగ్రెసు పార్టీలో జరిగే A. I. C. C. ఎన్నికలు కూడా పంచాయితీ సమితుల స్థాయిలో జరిగేవే. జయటువారెవ్వరూ కారు. ఆ ఎన్నికలలో proportional representation పద్ధతిని అమలు చేయడంలో ఎప్పుడూ పొరపాటురాలేదు. దానిపై తగాదాలు రాలేదు. మరొక విషయంపై తగాదా వచ్చి ఉండవచ్చును. కాని counting లో తగాదాలు రాలేదు. అందుచేత ఆ ఒక్క పాయింటువల్ల లాభంలేదు. రెండు alternatives ను ఒకేపారి కోరామని మంత్రిగారు అన్నారు. స్వరాజ్యం కోరేరోజులలో కూడా మొదట వయోజన ఓటింగు కావాలన్నాము. అదికాదంటే చదువుకున్న వారికైనా ఓటు ఇవ్వాలని అడిగాము. మొదటి కోరిక కాదన్నప్పుడు next best కోసం ప్రయత్నించడం ఎప్పుడూ పాటిస్తాము.

అందువల్ల యిప్పుడున్న representation లో కొన్ని communities మాత్రమే ఉండడం లేక కొన్ని political parties వారు మాత్రమే ఉండడం కొందరుమాత్రమే ఓటుచేయడానికి అవకాశం ఉంటుంది. పంచాయితీసమితి నిర్మాణంగురించి నేను మాట్లాడేది యిది.

"Every Panchayat Samithi shall consist of the Members elected by the members of the Panchayats or Town Municipalities as the case may be among themselves by single transferable vote with proportional representation."

అదివరకు direct election వచ్చినప్పుడు మొట్టమొదట గ్రామస్థాయిలో direct democracy వద్దనే. దానివల్ల direct democracy కాని, indirect democracy వల్లనున్నారు. ప్రజలందరు సభ్యులనెన్నుకొను చేయు కనుక దానిపైన కోరికలు పుట్టుకొచ్చాయి. అప్పుడు వచ్చినది direct కాకుండా indirect కానుండా మధ్యేమార్గంగా పంచాయితీ సమితులు. ప్రజలచే ఎన్నుకోబడ్డ పంచాయితీ ఛైర్మన్లు వారిమధ్యలో ఎన్నుకొనువారితో proportional representation చూస్తామని చెప్పుకున్నాము. ఇందువల్ల minorities కూడా ప్రాతినిధ్యం పొందుతారనే మాట అందులో ఉంది. అందుచేత కొన్ని [illegible] అమలుచేయాలని కోరడం వల్ల మీరు [illegible]

[illegible] direct election [illegible] direct democracy [illegible] ఎన్నికలు [illegible] ఎన్నికలు [illegible] 20,000 [illegible]

రెండింటికి సమానమైన ప్రాతినిధ్యం వస్తుందనే భావము ప్రతిపక్షాలలో యిదివరకుంది. రెండింటినీ mitigate చేస్తూ చర్చలో ఉన్న పద్ధతినే ఆమోదిస్తే బాగా ప్రాతిపదిక కాకుండా కనీసం మెంబర్లనైనా ప్రాతిపదిక తీసుకుంటే 7 మంది సభ్యులున్న పంచాయతీకి 9 మంది ఉన్న పంచాయతీకి వ్యాయంగా ఉంటుంది. కనీసం మెంబర్లందరూ proportional representation ప్రకారం ఎన్ను కుంటే పెద్ద పంచాయతీలకు కూడా న్యాయం జరిగినట్లుగా ఉంటుంది. కనుక ఇంకా పద్ధతిని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. శ్రీరామమూర్తి: ఇది చాలా ముఖ్యమైన సవరణ. కారణం యేమంటే పంచాయతీ సమితి ఏ రకమైన ముఖ్య బాధ్యతలను నిర్వర్తించడానికి నిర్మాణం చేయబడుతున్నదో ఆ రకమైన బాధ్యతలు అన్నీ నిష్పక్షపాతముగా గ్రామంలో ఉన్న అన్ని sections of people నిర్వర్తించడానికి అవకాశం కల్పించబడుతుంది. ఈ బిల్లు చాలా ముఖ్యమైనదని మంత్రిగారు తెలియపరచారు. ఇది గ్రామీణ జీవన వ్యవస్థలో ఒక మౌలిక పరిణామాన్ని తీసుకువస్తుందని, సామాజిక జీవిత విధానములో మార్పు తీసుకురావాలని మొత్తం గ్రామీణ ప్రజానీకం ఎందుకనీ కూడా పరమావధిగా ఒక మంచిని సాధించాలనే ప్రయత్నం ఇందులో చేస్తున్న బిల్లు అన్నారు. ఇందులోని యీ సందర్భంలో యెటువంటి వివక్షత లేకుండా అన్ని sections of opinion represent అవుతున్నాయనేటట్లుగా యిది వీలున్నంతవరకూ ఇది బాధ్యతను తీసుకుంటుంది. ఇదే రాష్ట్ర శాసనసభ లేదా పార్లమెంటు మొదలైన వాటిలో ఎన్నికలలో అనుసరించే పద్ధతులలో పరిగణించిన వ్యవస్థగా మారిపోతుంది. అందులోని ఇబ్బందులు నివారించడానికి ప్రభుత్వం ప్రయత్నించి దేయవలసిన అవసరత ఉంటుంది. ఎప్పుడైతే proportional representation పద్ధతిని ప్రభుత్వం అనుసరించదలుచుకుంటే పురుషులు అన్ని పక్షాలలోను వర్గాలలోను సమానమైన ప్రాతినిధ్యం రావడానికి అవకాశముంటుంది అన్ని opinions ను represent చేసే body గా అది ఉంటుంది. అందరి అభిప్రాయాలను మేళవించి ఉమ్మడి అభిప్రాయానికి వచ్చే రాజ్యాంగమైనది పరిపాలన సజావుగా జరిపించడానికి అవకాశం కల్పిస్తుంది. అందులో ఏ వ్యక్తులు ఎన్నిక కావాలి అన్నది ప్రజలు నిర్ణయిస్తారు. ఇందులో harmony develop చేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. Proportional representation విధానంలో మనకు ఎన్నో అనుభవాలున్నాయి. అందులో ఎన్నో [illegible]

(శ్రీ వి. ఎల్లారెడ్డి : అధ్యక్షా : ఆ సవరణ పీగిపోయిన తరువాత యిది చాలా ముఖ్యమైన సవరణ, ఇప్పుడే గౌరవ సభ్యులు దానిని గురించి వివరంగా చెప్పారు. ఈ బిల్లులో ఉన్నదాని ప్రకారం పంచాయితీబోర్డు అధ్యక్షులు మట్టుకే ఆనమితికి సభ్యులు అవుతారు. అయితే వేరువేరు పార్టీల సభ్యులు ఒక గ్రామంలో ఉండవచ్చు. ఒక గ్రామం యొక్క పంచాయతి కమిటీలో ఏమంది సభ్యులు ఉంటే వారిలో నలుగురు ఒక పార్టీవారు కావచ్చు, ఆనలుగురు ఏపార్టీవారో ఆ పార్టీకి సంబంధించినవారు అధ్యక్షులు అవుతారు. ఆ అధ్యక్షులే పంచాయతీ సమితికి సభ్యులుగా తీసుకున్నప్పుడు పంచాయతీ కమిటీలో మిగిలిన ముగ్గురు సభ్యులకు ప్రాతినిధ్యము లేకుండా పోతుంది. ఇట్లాగే అన్ని పంచాయతీల సభ్యులను తీసుకున్నప్పుడు 49-50 ఉండకూడా రావచ్చు 51-51 కూడా రావచ్చు. వర్క్ majority తో ఎక్కువ పంచాయతీ బోర్డు అధ్యక్షులు ఒక పార్టీకిచెంది ఉండవచ్చు, మిగిలినవారు వేరే పార్టీకి చెంది ఉండవచ్చు. అటువంటప్పుడు minority party కి అసలు ప్రాతినిధ్యం ప్రజలలో ఉన్న బలానికి తగినట్టుగా ప్రాతినిధ్యము లేకుండా పోతుంది. దానివల్ల చాలా నష్టం కలుగుతుంది. ఆ గ్రామాలలో పంచాయతీ సమితి యొక్క నిర్ణయాలు అమలు జరిపే సమయము వచ్చినప్పుడు నిజమైన సహకారము అన్ని పార్టీలనుండి లభించకుండా పోయింది. వారికి ఉత్సాహము లేకుండాపోతుంది. దానివల్ల సమితి కార్యక్రమాలు వరిగా జరుగకుండాపోతాయి. కాబట్టి యీ సవరణను ప్రభుత్వమువారు తప్పకుండా అంగీకరించాలి. తరువాత "proportional representation అనే పద్ధతి ఎవరికి అర్థంకాదు, వారికి అర్థంకాలేదు" అని మంత్రిగారు చెప్పారు. అది ఆశ్చర్యకరమైనా ఉంది. వారు వారికర్థంకావడానికి చెయ్యవచ్చిన లాయరుగారైనా (శ్రీ ప్రభాకరరెడ్డి) వారికి అర్థమయ్యేటట్టు proportional representation తో అర్థం చాలదని చెప్పలేదు. దానిని అర్థం చేసుకోవడానికి పెద్ద ప్రయత్నం అవసరమూ లేదు. ఒక గంటసేపు Block Development Officers అందరిని ఒక చోట పిలిచి కూర్చుండబెట్టి (శ్రీ కాసిరంగారెడ్డి class పెట్టించితే వారు వెంటనే అర్థం చేసుకోగలరు. ఒకసారి అయిపోతుంది. ఒక యిబ్బందిలేదు. అక్కడ పెట్టాలి training యిచ్చి వారుంటారు. దీన్ని single transferable vote అనే పద్ధతి ప్రకారం పనిచేసే కమిషన్ ను Proportional representation కి తీసుకువస్తారు. By single transferable vote అనేది తీసుకొచ్చి proportional representation ను తీసుకొచ్చి దాన్ని అర్థంకాకుండా చేసి పెట్టారు. ఎందుకంటే ఈ ఆర్డర్ [illegible]

మిస్టర్ స్పీకర్ : అయితే single transferble vote లేకుండా proportional representation అనేది ఉందా? ఎట్లా ఉంది?

శ్రీ బి. యల్లారెడ్డి : చేసుకోవచ్చు.

మిస్టర్ స్పీకర్ : ఎవరన్నారు ? వాళ్ళు చెప్పండి నేనుకూడా Constitution ను చదివినవాడను. You must explain properly. Principle విషయంసరే మీరు అంటున్నారు. దాని విషయముకాదు. Single transferable vote లేకుండా proportional representation అనేది ఎట్లాఉంటుందో నాకు అర్థం కాలేదు, అది Constitutional history లో గాని political Science లో గాని లేని విషయం.

శ్రీ జి. యల్లమందారెడ్డి : ఫ్రాన్సులో డిగాలీ వచ్చేముందు proportional representation పద్ధతిపై party basis మీద mass-sale లో vote చేయవచ్చు. Therefore we can evolve a convenient method.

మిస్టర్ స్పీకర్ : అదికూడా సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓటే. సింగిల్ ట్రాన్స్ఫరబుల్ ఓటు కష్టం అనేవాడిని కాను. Proportional representation లో ప్రతివాడూ వచ్చి 'one' 'one' 'one' అని వాళ్ళ వాడికి వేసి చక్కాపోతాడు That is all single transferable vote. నేను దానిని కాదనడంలేదు. అసలు principle ఒప్పుకోవడంలేదు వారు.

Direct elections ముందు ఒప్పుకొంటే proportional representation కష్టమనికాదు.

శ్రీ బి. ఎల్లారెడ్డి : Cumulative Votisg అని ఒకపద్ధతి వుందనుకోండి. మీరు ఏదోఒకటి పెట్టుకొనవచ్చు. ఈమధ్యనే Council కు ఎన్నికలు జరిపించుకొన్నాము. Proportional representation by single transferable vote ప్రకారమే ఎన్నికలు జరిపించుకొన్నాము. ఇందులోకష్టము మంత్రిగారికి వుండవలసినే అవసరములేదు. అందుచేత తప్పక ఈ సవరణను అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ యస్. భక్తవత్సలము (పొత్తవట్నంజవరల్) : అధ్యక్షా, మిత్రులు మాట్లాడుతూ దీనివల్ల అవ్యాయము జరుగుతుందని అన్నారు. ఒక్కొక్క పంచాయితీకి ఒక్కొక్క unit గా representation ఇస్తున్నాము. వారు చెప్పే పద్ధతిప్రకారం, మొత్తంతీసుకొంటే, కొన్నిపంచాయితీలు eliminate అయ్యి ఉండక్కపోవచ్చు.

మిస్టర్ స్పీకర్ : పంచాయితీలోని అందరు మెంబర్లు ఎన్నుకొన్నవారిని సమితిలోనికి పంపించాలని వారు అంటున్నారు.

శ్రీ యల్. లక్ష్మణదాసు : అందరు మెంబర్లు కలిపి ఎన్నుకొనడములో కొన్ని పంచాయితీలు eliminate అయ్యే అవకాశముంది. కాబట్టి ఇప్పుడు వున్నపద్ధతే వుంచడము మంచిది.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షా, తమరు proportional representation by single transferable vote గురించి చెప్పారు. దానికి కారణాలు చెప్పాను. అసలు మూలసిద్ధాంతాన్ని వారు గమనించడంలేదు. ప్రతి గ్రామము పంచాయితీ సమితికి రావాలి, పంచాయితీసమితికి, జిల్లా పరిషత్తుకు సంబంధము వర్ధిల్లాలిఅనియు, ఇది integrated system అనియు, చెపుతున్నాము. పంచాయితీ అధ్యక్షుడు సమితి మెంబరు కావాలి. పంచాయితీ సమితి అధ్యక్షుడు జిల్లాపరిషత్తు మెంబరు కావాలి.

ఇంకొకదానికి ఒకదానికి సంబంధము వుండాలి. పంచాయితీ అధ్యక్షులు పదీ గ్రామాలలో కార్యక్రమాలను నిర్వహించేది. అందుచే వారు సమితుల్లో పాల్గొనడానికి సంబంధం వుండాలి అనే పద్ధతి ఇప్పుకొన్నాము. ఇది మంచిదను కొన్నాము. ఇపుడు లక్ష్మణదాసుగారు చెప్పినట్లు proportional representation పెట్టామనుకోండి. 10 గ్రామాలకు representation లేకుండా పోవచ్చు. ఏ జేబు ఊళ్ళో గలిసిన గ్రామానికి రావచ్చు. మిగిలిన గ్రామాలు ఎగిరిపోవచ్చు. ఇది మంచి పద్ధతి కాదు. ప్రతి పంచాయితీ సమితిలో పాల్గొనే దానిలో చూపుతూకొన్న సౌకర్యాలను గ్రామాలలో అమలు పరచాలి.

మిస్టర్ స్పీకర్ : పెద్ద గ్రామము అయినా, భిన్నగ్రామము అయినా equal representation వుండాలని కదా.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇన్నిటికి ప్రాతినిధ్యము కావాలని మన ఉద్దేశము. పంచాయితీ అధ్యక్షుడు ఒకరు. ఈ proportional representation ప్రకారం ఎన్నికయ్యేవారు ఇరువురు వారికి. ఈ పంచాయితీ అధ్యక్షునికి ఎందుకు వుండదు. నేను నిన్న నే reply ఇస్తూ చెప్పాను. పరిషత్ ఒక్కటే integrated system గా వుండదు. పంచాయితీ అధ్యక్షుడు కూడా integrated system గా వుండాలి. పంచాయితీ అధ్యక్షుడు సమితిలోకి రావడం లేదు అనుకోవడానికి వీలులేదు. మనకున్న కార్యక్రమము ప్రకారం గ్రామములతో సంబంధం [illegible] అధ్యక్షుడు లేదు. అందుకే మనము [illegible] అంటే కార్యక్రమాలను నిర్వహించడానికి [illegible] అధ్యక్షులకే నిర్ణయించాలి అని [illegible]

ఆలోచించి ఈ integrated system మంచిదని చేశాము 3 independent bits గా చేస్తే కార్యక్రమము కుంటువడుతుంది. దానిలో గౌరవ సభ్యులు అపోహాలు తీయవలసిన అవసరము లేదు. 40, 50 గ్రామాలు వున్నపుడు అందరూ ఒకేపార్టీవారు వస్తారని అనుకోవడానికి వీలులేదు అనేక పంచాయితీలు వుంటాయి అన్ని పార్టీలవారు వస్తారు ప్రతివారికి ప్రాతినిధ్యము వుంటుంది. ఇది ఒక పార్టీ గుత్త అని కోడానికి వీలులేదని మనవి చేస్తున్నాను

Mr. Speaker : The question is :

"For the existing Sub-Clause (i) and (ii) of Clause 4 (1) substitute the following :

'The members of each Panchayat Samithi shall be elected from an electoral college formed by all the elected members of village Panchayats and the Town Committees within the area of that Panchayat Samithi, by secret ballot and the method of proportional representation'."

"For the existing Sub-Clause (i) and (ii) of Clause 4 (1) substitute the following :

'The members of each Panchayat Samithi should be elected from an electoral college by all the elected members of the Panchayats within the area of that Panchayats Samithi by secret ballot and by proportional representation'."

"For Clause 4, substitute the following :

'Every Panchayat Samithi shall consist of the members elected by the members of the Panchayats or Town Municipalities as the case may be among themselves by single transferable vote with proportional representation'."

The amendments were negatived.

Sri Ch. Rajeswar Rao : I demand a poll, Sir.

The House divided.

Ayes : 45 Noes : 78

The amendments were negatived

Sri K. L. Narasimha Rao (Yellandu - General) : beg to move

"For the existing proviso (a) of Sub-clause (1) (i) of clause 4, substitute the following :

'If any President or Sarpanch of a Panchayat or a President of a Town Committee refuses to be a member of Panchayat Samithi or resign such membership or otherwise ceases to be such member, the member of such Panchayat or Town Committee, as the case may be, which the said member represents, shall elect a member from among themselves to represent them in the Panchayat Samithi'."

Mr. Speaker : Amendment moved.

శ్రీ కె. యస్. వర్మ : సరసింహారావు : క్రింతకుముందు రెండుసవరణలు పెడితే మంత్రిగారు ఒప్పుకోలేదు. ఇదికూడ ముల్కనవరణ. గ్రామపంచాయితీ అధ్యక్షుణ్ణి పంచాయితీ సమితిలో సభ్యుడిగా ఉండవలెనని నిర్బంధిస్తోంది. ఏ కారణంవలన నయినా ఆతడు సమితిలో మెంబరుగా ఉండము ఇంకో సమితి సభ్యుడ్ని ఎంపికచేయడానికి వీలుగా పంచాయితీ అధ్యక్షుడుగని సూచించి అటువంటివారు వరుసగా మూడు మీటింగులకు attend కాకపోతే ఆయన సభ్యత్వము రద్దు అవుతోంది. సమితిలోని సభ్యత్వముపోతే పెద్దలందరి అధ్యక్షపదవిపోతుంది. రద్దు చేస్తున్నాము. గ్రామపంచాయితీ ఒక వ్యక్తిని nominate చేశాయనుకోండి. అతను ఉంటేనే ఉపయోగపడుతుంది. లేకపోతే అతనికి అవకాశము వుంది. ఒక సమితిలోగాని, ఒక సంస్థలోగాని సభ్యత్వము అక్కరలేకపోతే దానిని ఎవరికి యివ్వమనుని ఎటువంటి powers వుంటే వాటిని రద్దు చేసి అని affect చేయండి అనండము లేదు. Affect అయ్యేదిలేదు. ఈ బిల్లులో మరియు ఈ చట్టంయొక్క అధ్యయనం వలనకాని పండితులకుగాని ఇంకా ఎంతమందికో తెలియదు. "పంచాయితీ సమితిలో మెంబరుగా వుండము" అనేసి అతని సూక్ష్మాలు చెప్పనక్కరలేదు. అందుచేత ఈ ముల్కనవరణము మంత్రిగారు అంగీకరిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ ఎ. వెంకటరావు : అధ్యక్షులు యీ ముల్కనవరణ పెట్టినందుకు వారిని యిబ్బంది పెట్టినట్లుగా అవుతుంది. పంచాయితీ [illegible] cease అవటానికి legal implications ఉన్నాయి. Panchayats are governed by a separate Act which is called 'Panchayat Act'. [illegible] పంచాయితీ [illegible] ఈ 'No' legal implications [illegible] legal department [illegible] [illegible]

మిస్టర్ స్పీకర్ : పాత Act లో సవరణ తీసుకురాకుండా యిచ్చట ప్రెసిడెంట్ పదవిని రద్దు చేసే అధికారం మీకు ఉన్నదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : పంచాయితి వట్టం కూడ మన State Act కనుక ఆ యిబ్బంది లేదు. మేము Legal Department వారి opinion తీసుకొనే చేశాము. అందుచేతనే "notwithstanding anything in the relevants law for the time being in force in the State relating to Panchayats and Town Municipalities" అని పెట్టాము.

మిస్టర్ స్పీకర్ : మీ యిష్టం వచ్చినరీతిగా అధ్యక్షుని ఎన్నిక పెట్టుకొన్నారు. ఆ అధ్యక్షుడు పోవటానికి కొన్ని కారణాలు చూపారు. ఆ కారణాలవల్ల పోలేడని చెప్పటం legal గదా !

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అన్ని విషయాలు examine చేయించాను.

This Legislature has full power to repeal the other Act or to do anything with that Act.

Mr. Speaker : Of course, we have power....

Sri K. Brahmananda Reddy : When the legislature wants to change the existing provision, it is always possible.

Mr. Speaker : But you are making him lose his seat there.

Sri K. Brahmananda Reddy : But this is notwithstanding anything in the relevant law for the time being in force in the State, and as I have already explained, this covers both the Madras Panchayat Act 1950 which is in force in the Andhra area, as also the Hyderabad Gram Panchayat Act.

Mr. Speaker : I accept the Government's view for the time being. Now I shall accept it, and we shall proceed further. It is a question of law.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Legal aspect గురించి మేము మాట్లాడటంలేదు. Parliamentary Procedure గురించి చెప్పవలసినది.

మిస్టర్ స్పీకర్ : మీరు Parliamentary Procedure ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : [illegible]

మిస్టర్ స్పీకర్ : అన్యాయమంటారు. అదా **Parlamentary Procedure ?**

శ్రీ వి. శ్రీరామమూర్తి: ఈ సందర్భంలో పంచాయితీ శాసనంలో వచ్చే అధికారాలను తీసుకొంటే అర్థముంటుంది కాని అందులో వూహించరాని **disqualifications** పెట్టి, ఆ శాసనంప్రకారం గెలిచిన అధ్యక్షునిపై వాటిని ఆపాదించినట్లయితే అది సరైన... ...

మిస్టర్ స్పీకర్ : న్యాయంకాదు అనండి.

శ్రీ వి. శ్రీరామమూర్తి : ఆపాదించినట్లయితే అది వ్యాయంకాదు.

శ్రీ ఎ. ఎదుకుసాయుడు: జిల్లాపరిషత్తులలోను, పంచాయితీ సమితులలోను **Legislative members** ను **Parliament members** ను **members** గా వుంచరుకదా ! వీరు వాటిలో వుండమని చెబితే ఇక్కడ వారి సభ్యత్వం పోతుందని చెబితే అది చెల్లుతుందా ?

మిస్టర్ స్పీకర్ : అదివేరు, అదివారికి వున్న హక్కు. ఇప్పుడు **M. P.** ని తీసివేయాలంటే వీరికి హక్కులేదు. అది **Government of India** వారి యాక్టు. అందుచేత మీరు చెప్పినది తప్పు.

శ్రీ ఎ. వి. నాగేశ్వరరావు: పంచాయితీ చట్టమును, **amend** చేయకుండా ఈ అవర్నమెంటును అక్కడ పెట్టటం పరిగా ఉన్నదా ? **Does this section supersede that Act ?**

Mr. Speaker : Yes, I have accepted the Government's position for the time being. That point you can argue with the Court, if you want.

శ్రీ వి. రాజగోపాలనాయుడు : దీనిలో "or a President of a town Committee refuses to be an ex-officio member" అని వుంది. వెంకటాచలపతి ప్రెసిడెంట్ ex-officio member గా పంచాయితీ సమితిలో వున్న వ్యక్తి తనకు కావలసిన వల్ల్లకు, ఇతర రిజర్వ్‌డ్ సీట్లకు fight చేసి వాటిని పొందగలుగుతాడని, వాళ్ళందరిని defeat అనేలాగులో గల ఖర్చు వివరాలు ఇవ్వగలరు దీనికి కావలసింది.

మిస్టర్ స్పీకర్ : మీరు అక్కడ చేయండి. అవును ఆ ప్రకారం అక్కడ చేయవచ్చని చెప్పినారు కదా. ఆ ఖర్చు వారిది అవుతుంది. అట్లాగే ఈ న్యాయంలో మిగిలిన వాటిలో ఇంకా అభ్యంతరాలు వుంటే చెప్పండి. అవును అట్లాగే ఎన్నికలలో ఖర్చు అభ్యర్థులదే అవుతుంది. అందులో మళ్ళీ ఎన్నికలలో ఖర్చు ఎవరు పెట్టాలి అనేది మీరు ఆలోచించండి అంతే.

శ్రీ వి. శ్రీరామమూర్తి . అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన విషయం, ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఎన్నుకొనే హక్కు వున్నప్పుడు ఆఎన్నికైన వ్యక్తి ఆ పదవిని నిర్వహిస్తూ వుంటాడు. ఆ వ్యక్తికి తనకాపదవి అక్కరలేదనే హక్కుకూడా వుంది ఉదాహరణకు నా సవరణకు బ్రహ్మానందరెడ్డిగారు సమాధానం ఇవ్వకపోతే, వారు సమాధానం ఇవ్వలేదు కాబట్టి M. L. A పదవికి రాజీనామా ఇవ్వాలనటంలో అర్థంలేదు వారు సమాధానం ఇవ్వవచ్చు. ఇవ్వకపోవచ్చు, వారికాహక్కు వుంది. బలవంతంగా వారిచేత చెప్పించేందుకు అవకాశం లేదు అలాగే పంచాయితికి అధ్యక్షుడుగా ఎన్నుకోబడిన వ్యక్తి సమితిలో మెంబర్ గా వుండనంతమాత్రాన అధ్యక్షపదవే పోతుందని చెప్పటం తుంటినికొడితే పండ్లూడాయి అనే సామెతమాదిరిగా వుంటుంది అతను ఒక ప్రధాన బాధ్యతను నిర్వర్తించటానికి ఎన్నుకోబడ్డాడు. ఆ బాధ్యతను యింకొకరిచేత చట్టం ప్రకారం తొలగించే విధానం సరైనదికాదు, న్యాయమైనది కాదు. అలా చెప్పటంలో అర్థంకూడా లేదని మనవిచేస్తున్నాము.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, నేను ఈ సందర్భములో రెండు సవరణలను ఇచ్చాను. మంత్రిగారిని వాటినిగురించి కొంచెము సానుభూతితో ఆలోచించి ఆమోదించమని కోరుతున్నాను. మొదటి సవరణ ఏమిటంటే

"In proviso (a) of Sub-Clause (1) (i) of Clause 4, for the words 'he shall with effect from.. of the Panchayat Samithi in its place', substitute 'Panchayat Members of the Village or Town Committee Members will elect one among themselves to represent the village in the Samithi'."

అధ్యక్ష స్థానమునుగురించి Legal points అన్నీ చర్చించారు. పంచాయితీ బోర్డు అధ్యక్షుడు "పంచాయతి సమితి సభ్యుడుగా పనిచేయను" అనే టట్లయితే, అతనియొక్క position పంచాయితీబోర్డులో అధ్యక్షస్థానము ఆతనికి ఉంటుందా లేదా అనేది legal అవునా కాదా అనేది చర్చిస్తామని చెప్పారు. అధ్యక్షుడుగా ఉండి, సమితిలో పనిచేయను అనేటట్లయితే, తిరిగి మరొక మెంబరును ఎన్నుకోటానికి అవకాశము కలుగజేయాలని నేను ఈ సవరణద్వారా కోరుతున్నాను రెండవ సవరణ ఏమిటంటే—

"In proviso (a) of Sub-clause (1) (i) of Clause 4 for the words 'he shall with effect from...member of the Panchayat Samithi in its place', substitute the words 'Vice-President of the Panchayat or Town Committee shall be the member of the Panchayat Samithi in his place'."

దీనిని ఇవ్వడములో నా ఉద్దేశ్యమును మనవి చేస్తున్నాను. మంత్రిగారు ఆమోదిస్తారని ఆశిస్తున్నాను. ఏకారణముచేతనై నా పంచాయతీబోర్డు పెనుగొండ సమితిలో పనిచేయనుఅని అంటే, అప్పుడు అతనికి అధ్యక్షుడైనను లేదుఅని చెప్పుటానికి మంత్రిగారు కారణము చెబుతున్నారు. ఏమనిఅంటే, మేముపంచాయతీ బోర్డు, పంచాయతీ సమితి, జిల్లాపరిషత్తు, ఈ మూడింటిని ఒకదానికొకటి సరిపంధించి, ఒక అంతస్తుతైన ఇంకొక అంతస్తు ఉండేటట్లుగాను, interlinking ఉండేటట్లుగాను ఏర్పాటు చేస్తున్నాము. ఇందులో ఎక్కడ ఏవిధారణాటు జరిగినను అన్నీ పడిపోతాయి అనేవారు చెబుతున్నారు. కాని నేనువారిని కోరేది ఏమిటంటే, ఈ క్లాజును enforce చేసేవరుకు పెనుగొండ ఏకారణముచేతనై నా సమితిలో పనిచేయటానికి నిరాకరించినా, అయిష్టతగాని, అశక్తినిగాని మూపించినట్లయితే అతని స్థానములో కనీసము Vice-President కు అయినా ఆస్థానమును అలంకరింపచేయటానికి అవకాశము కలుగ జేయాలని నేను ఈ సవరణద్వారా కోరుతున్నాము. ఇట్లవిధి ఏర్పరుచుటకు మంత్రిగారికి యిష్టములేకపోయినా, లేదా, సమితికి ఇష్టములేకపోయినా, కనీసము మెజారిటీ సభ్యులే వారిని ఏమ్మకుంటారుగనుక, తిరిగి మెజారిటీ సభ్యులే పంచాయతీ సమితిలో తమ గ్రామమును represent చేస్తూ పనిచేయటానికి Vice-President గా President గా ఎన్నుకోటానికి అవకాశము కలుగ జేయాలని ఈ సవరణ యివ్వడమైనది. మంత్రిగారని ఆమోదింపమని కోరుతున్నాను.

*శ్రీ ఆర్. వి. రామకృష్ణారావు (పలమనేరు): అధ్యక్షా, ఇందులో ఈ యూనియన్ ఎందుకు పెట్టారని నిన్నటికి కారణాలు చెప్పాము. Select Committee మీరు తరువాత ఈ విషయాలను గురించి ఆలోచించారు. Discuss చేశారు. ఒక దానికి ఒకటి interlinking గా ఉండాలని పెద్దలు అసెంబ్లీలో, పార్లమెంటులో మాట్లాడినప్పుడు మాకు కూడా ఒక మీ ఉద్దేశము తెలిసింది. ఆదే విధముగా సమితిలో పనిచేయుటకు వీలుకొరకు, ఆవిధముగా పంచాయతీబోర్డు ఎన్నిక్కటు ఉండాలి. సమితిలో మెజారిటీ ఉండటంవల్ల అది ఎలక్షన్ లో ఉన్నవారికి తిరిగి ఎన్నికయ్యేటందుకు అవకాశం ఉంటుంది. అని మొట్టమొదటనే elections జరిగినప్పుడే అందరికి తెలియజేయటమైనది. దానిని మార్చి నిబంధనలు తీసుకొచ్చారు. ఎన్నికలు ఇంకొక interval arrangement గా జరిగేటట్లయితే ఎన్నికయినవారు ఎట్లాగూ వేరే మెజారిటీ (ఇంకొకటి) ఎన్నుకుంటారు. మీరు అన్నట్లుగా ప్రభుత్వానికి ఇష్టంలేని వారు ఎన్నికయినట్లయితే ఆ ప్రభుత్వానికి ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. మరి interval arrangement గా ఎన్నికలు జరిగినట్లయితే ఎన్నికయినవారు ఎట్లాగూ మెజారిటీ ఉన్నవారు కాబట్టి వారు ప్రభుత్వానికి ఇబ్బందులు కలుగజేయరు. ఆందువల్ల ఈ విధముగా ఏర్పాటు చేయటంవల్ల మీరు అన్నట్లుగా ఇబ్బందులు కలుగవు. ఈ విధముగా ఏర్పాటు చేయటంవల్ల

పనిచేసితీరాలి" అనేది ముందుగా తెలియజేయాలి. అలాగు ఉండి పనిచేసే వారినే ఎన్నుకునేటట్లు చేయాలి. వారు అక్కడికెళ్లి విధిగా పనిచేయాల్సిందే. కాని వారిలో వారు మరొక internal arrangement చేసుకోకూడదు. ఆ విధముగ చేయకపోతే, పంచాయతీ బోర్డులో మెంబరుషిప్పు పోయేటట్లుగా చేసి, ఈ క్లాజును యీ విధముగ కమిటీవారు ఆలోచించి చేర్చారని నాకు జ్ఞాపకము.

*శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు రామకృష్ణరాజుగారు చెప్పినట్లుగా ఈ విషయమును గురించి Select Committee వారు చాలా దీర్ఘంగానే ఆలోచించారు. సమితిలో పనిచేయకపోయినంతమాత్రముచేత, పంచాయతీ బోర్డులో ఎన్నికలో గెలుపొందిన సభ్యునికి ప్రసిడెంటుషిప్పు, మెంబరుషిప్పు ఎట్లా పోతుంది, ఇదేమి న్యాయము అనికూడ వాదించారు. ఇప్పుడు శ్రీరామమూర్తిగారు చెప్పిన argument, ఇంకా ఇతర విషయములు అన్నీ ఆలోచించారు. కాని ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము కూడ పంచాయితీ అధ్యక్షుడికి సమితిలో మెంబరుగా ఉంచితేనే సమితిలో చేయబడు తీర్మానాల వన్నింటినీ పంచాయతీ బోర్డులో అమలుపరచటానికి వీలుఅవుతుంది. తప్పకుండా అమలు జరపటానికే ఆయనను ఇందులో మెంబరుగా చేర్చడము. ఇదే ముఖ్యమైనటువంటి ఉద్దేశ్యము. మరొకటి ఏ బాధ్యత తీసుకోరనే ఈవిధముగ బిల్లులో పెట్టటానికి అంగీకరించారు. ఇప్పుడు రామకృష్ణరాజుగారు చెప్పిన internal arrangement కూడ ఒకటి జరగవచ్చు. అది compromise ద్వారా రావచ్చు, బెదిరింపు వల్ల రావచ్చు, మరొక విధముగ రావచ్చు. అలాంటిది ఏమైనా ఏదేని inter-linking కు భంగము కలుగుతుంది. ఎక్కడికక్కడికి విడదొట్టినట్లు అవుతుంది. ఆ విధముగ ఉండకూడదని పంచాయితీబోర్డు అధ్యక్షుడు సమితిలో ఆ విధముగ చొప్పించవచ్చు. అయన గ్రామములకు సంబంధించిన కార్యక్రమాలకు చేసిన నిర్ణయములను అమలు జరుపుతుంటాడు. లేకపోతే చేయనని మాట్లాడి ఆవిధముగనే వెళ్లిపోతారు అనుకోరాదని మనవి చేస్తున్నాను.

తరువాత రామకృష్ణరాజుగారు "Refuses to be a member" అని అన్నారు. He may refuse. If he does not refuse it is very good. But we don't want him to refuse. Whoever may be the President, whatever political opinion he may possess that does not matter. He must come and take part in the Panchayat Samithi. ఆదే ప్రభుత్వము యొక్క ఉద్దేశ్యము. అయన refuse చేయరాదని ఎన్నుకున్న వ్యక్తి refuse చేస్తే, ఎన్నుకున్న ప్రజలను తెలుపజేసిన వారికి ఇబ్బంది. వారిని తిరిగి ఎన్నుకోవాలన్నా ఇబ్బందే. కాబట్టి

వచ్చిందేకాని, ఆయనను refuse చేయమని ఎవరుకోరరు. ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యము అదికాదు. Refuse చేయకుండా, పంచాయతీబోర్డు అధ్యక్షులుగా ఎన్నుకోబడితే, సమితులోవచ్చి పనిచేయాలి. సమితి తీర్మానాలను అమలు పరచాలి. ఆ ఉద్దేశ్యముతోనే ఈ clause ఈవిధముగా చేర్చబడింది.

Mr. Speaker : The question is :

"For the existing proviso (a) of sub-clause (1) (i) of clause 4, substitute the following :

'If any President or Sarpanch of a Panchayat or a President of a Town Committee refuses to be a member of Panchayat Samithi or resign such membership or otherwise ceases to be such member, the members of such Panchayat or Town Committee, as the case may be, which the said member represents, shall elect a member from among themselves to represent them in the Panchayat Samithi.' "

The amendment was negatived.

Sri Pillalamarri Venkateswarlu demanded a division. The House then divided.

Ayes : 42 Noes : 79

The amendment was negatived.

Sri Ch. Rajeswara Rao : I beg to move :

"In proviso (b) of Sub-clause (1) (i) of Clause 4 for the words 'the District Collector shall nominate' substitute the words 'Panchayat Samithi shall elect by secret ballot in the prescribed manner'."

Mr. Speaker : Amendment moved.

శ్రీ పి. హెచ్. రాజేశ్వరరావు : వరయితే పంచాయితీ సమితిలోగాని, కౌన్సిలులోగాని supersede అయినట్లయితే దాని వరపున ఒక ప్రతినిధిని వెంటనే nominate చేసే అధికారము కలెక్టరుకు ఈ క్లాజువల్ల ఈయబడుతున్నది. దానిని మ్యొడిఫైచేస్తూ నేను ఈ సవరణను ప్రవేశపెడుతున్నాను. సాధారణంగా పంచాయితీసమితిలోనూ ఈ ప్రాంతంలోనుంచిగాని, కౌన్సిలులోనుంచిగాని ఎవరినయినా ఎన్నికచ్చినా వారిలో నుండి ఎవరినయినా ఎన్నుకోవచ్చునని కోరుతున్నాను. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరుపుకోవడానికిగాని, మెజారిటీ సభ్యులను Collector nominate చేయడానికి ఈ యాక్టులో వీలున్నప్పుడు, అటువంటివారు ప్రజాస్వామిక పద్ధతిలోనే వుండాలనికూడా వుండవచ్చును. అయితే కలెక్టరుగారి యొక్క పవరూ, పర్సనల్

దింపులు వద్దని చెప్పడంలేదు. స్థానికసంస్థల కార్యకలాపాలలో కలెక్టర్ల సహకారం అవసరమని మే మందరం గుర్తిస్తున్నాము. అయితే పంచాయితీ సమితి సభ్యులను nominate చేసే అధికారం కలెక్టరుకు ఈయరాదని మా అభిప్రాయం.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి : Supersede చేయడమనేది సర్వసాధారణంగా జరిగేది కాదు. ఎప్పుడో అసాధారణ పరిస్థితులలో జరిగితే ఒక ప్రతినిధిని పంచాయితీ సమితికి పంపడానికి కలెక్టరుకు అధికారం ఈయడం సబబు ఇందు నిమిత్తమైన పంచాయితీ సమితిని సమావేశపరచి. వారిని disturb చేయడం అనవసరం. ఈ విధముగా nominate చేయబడే సభ్యుడు President గా గాని. Vice President గాగాని ఉండరాదని మేము సవరణ ప్రతిపాదిస్తాము, లేదా ఎవరైనా అటువంటి సవరణపెడితే ఆమోదిస్తాను కాబట్టి ఈ సవరణను వ్యతిరేకిస్తున్నాను.

Mr. Speaker : The question is :

"In proviso (b) of Sub-Clause (1) (i) of Clause 4 for the words 'the District Collector shall nominate', substitute the words 'Panchayat Samithi shall elect by secret ballot in the prescribed manner'."

The amendment was negatived.

Sri A. Venkatarama Raju : I beg to move :

"In Sub-Clause (1) (1) of Clause 4, for the word 'President' substitute the words 'President or Delegate'."

Mr. Speaker : Amendment moved.

*శ్రీ ఎ. వెంకటరామరాజు : ఇంతకుముందు శ్రీ కొండయ్యదొరగారు చెప్పినట్లు పంచాయితీలోర్డు ప్రెసిడెంటుకు వద్దైనా ఇబ్బంది ఉన్నట్లయితే అతడు delegate ను పంచాయితీ సమితికి పంపించే అవకాశం ఉండడం మంచిది. శ్రీ రామకృష్ణరాజుగారు మాట్లాడుతూ ఇటువంటి పద్ధతివలన వీలో కొన్ని arrangements చేసుకోవడానికి అవకాశం కలుగుతుందని చెప్పారు ఆ విధముగా చేసుకున్నా తప్పుకాదని నా అభిప్రాయం. Panchayat Board President అయినవారు social service చేయడానికి వస్తారు కాని ప్రత్యేకంగా వీరో ఒత్తిని కాంక్షించిరారు. ఆ పరిస్థితులలో ఒకరు పంచాయితీలోను, ఇంకొకరు జిల్లాలోను ఉన్నందువల్ల ప్రోత్సాహకరముగా ఉంటుంది. కాబట్టి president ఒక delegate ను పంపడానికి అవకాశ మీయవలెనని కోరుతున్నాము.

శ్రీ డి. కొండయ్యచౌదరి ఒక President సమితిలో సభ్యత్వాన్ని refuse చేయడు, resign చేయడు అనుకోండి. ఆరు మాసములు జబ్బు చేయడంవల్ల రాలేని పరిస్థితిలో ఉంటాడనుకోండి. అతడు meeting కు రాలేక పోవచ్చు

"He never ceases to be the President of the Panchayat; he never refuses to be a Member of the Panchayat Samithi'."

ఇటువంటి anomalies లేకుండా చేయడానికిగాను శ్రీ వెంకట్రామ రాజుగారు చెప్పినట్లు డెలిగేట్‌ను పంపే అవకాశముండాలి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి దీనిలో రెండు పొరపాట్లు ఉన్నాయి. ప్రెసిడెంటు ఆ గ్రామములో ఉన్న ప్రజలు ఎన్నుకొన్నవాడు. ఆయన "నేను రాలేను, నా మనిషిని పంపిస్తున్నాను." అంటే ఏమి అర్థం ఉన్నది? మనము ఎన్నికై M. L. As: గా ఇక్కడకు వచ్చాము. అయితే మనలో ఎవరయినా, నేను రాను మా నియోజకవర్గంలోని ఇంకొక మనిషిని పంపిస్తాను అంటే ఒప్పుకొంటారా? Deligate అంటే అతడు member కావచ్చు, ఇంకొకరు కావచ్చు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : పంచాయతీవారి deligate.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఏ విధముగా దీనిలో లేదు. ఏమైనప్పటికి నేను ఈ సవరణను ప్రతిపాదిస్తున్నాను.

Mr. Speaker : The question is :

"In Sub-clause (1) (i) of Clause 4, for the word 'President' substitute the words 'President or Delegate'."

The amendment was negatived.

**Sri M. Rajeswara Rao* : I beg to move:

"In proviso (b) of Sub-clause (1) (i) of Clause 4, for the words 'to be the member representing such area', substitute the words 'one person elected in the prescribed manner from among the persons residing in the area within the jurisdiction of such Panchayat or Town Committee by the members specified in clause 1.'."

Mr. Speaker : Amendment moved.

శ్రీ పుల్లెపాటి రామేశ్వరరావు : Extra-ordinary Contingency వచ్చి పడ్డప్పుడు dissolve ఇవ్వ వలసియుండగాని, supersede ఇవ్వ వలసియుండగాని nominate చేయడమువీలు కాదు. ఇందునిమిత్తం సవరణ చేస్తున్నాను.

పిలిచి ఎన్నికలు పెట్టడం కష్టం అన్నారు అయితే nominate చేయబడిన సభ్యుడు జిల్లాపరిషత్ మెంబరు, అధ్యక్షుడు కావడానికి అవకాశమున్నది. మేము సమితులకు general elections కావాలన్నా వేరే electoral college కావాలని అనడంలేదు. కాని కనీసం nomination పద్ధతి లేకుండా చేయమని కోరుతున్నాను. Normal course లో పంచాయితీసమితి నెలకో రెండు నెలలకో ఒక పర్యాయం meet అవుతుంది. అటువంటి పరిస్థితులలో nominate చేయవలసిన అగత్యంలేదు. అందువల్ల ఎన్నుకొనే విధానానికి అంగీకరించమని కోరుతున్నాను.

అందుచేత ఇప్పుడు ఈ amendment క్రింద పెద్దిగా ఖర్చు అయ్యేదేమీ లేదు. మనం election principle ఒప్పుకొన్నాము కాబట్టి, కనీసం election లో అతడు participate చేయకుండా, ప్రపోసిడెంటు, వైస్ ప్రసిడెంటు కాకుండా ఉండేందుకు ఒప్పుకొంటామని అన్నారు. అది ఒప్పుకొన్నప్పుడు, అసలు దీంట్లో మెంబరునుకూడా పంచాయతీ సమితి ఎన్నుకొంకు వచ్చే అభ్యంతరం ఏమిటో నాకు ఏమీ కన్పడడంలేదు. ఎందుకంటే meetings చాలా వెంటవెంటనే జరుగుతూ ఉంటాయి. అది normal course లోనే జరిగేటప్పుడు దీనికోసం special meeting పిలువవలసిన అవసరంలేదు. కాబట్టి ఈ amendment ను అంగీకరించవలసిందని మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : లేదండి.

Mr. Speaker : The question is :

"In proviso (b) of Sub-Clause (1) (i) of Clause 4, for the words 'to be the member representing such area' substitute the words 'one person elected in the prescribed manner from among the persons residing in the area within the jurisdiction of Such Panchayat or Town Committee by the members specified in Clause 1'."

The amendment was negatived.

**Smt. A. Kamala Devi* : Sir, I beg to move :

Add the following at the end of Sub-Clause (1) (b) of Clause 4 :

"But shall not have the right to vote in electing the Panchayat Samithi President."

Mr. Speaker : Amendment moved.

శ్రీమతి ఎ. కమలాదేవి : అధ్యక్షా ! వాది ఒక చిన్న amendment ఇంతకుముందు supersede చేసిన పంచాయతీ కమిటీలు ఉన్నై లే ఉన్నాయో,

అక్కడ నుంచి కలెక్టరు nominate చేస్తాడు ఒక సభ్యుణ్ణి అయితే ఇంతకు ముందు వచ్చిన amendment వీగిపోయింది అనుకోండి. సమితి సభ్యులు కూర్చొని co-opt చేసుకోంలేదు మంచిదంలేదు మినిష్టరుగారు ఒప్పుకోలేదు. కనీసం దీనినైనా ఒప్పుకోవలసిందని కోరుతున్నాను. ఇది చాలా చిన్న amendment. ఎవరైతే కలెక్టరుచేత nominate చేయబడుతారో, ఆ గ్రామ పంచాయితీ కమిటీ నుంచి ఆ సభ్యునికి పంచాయితీ సమితి ప్రసిడెంటును ఎన్నుకొనే సందర్భంలో ఓటు ఇచ్చే హక్కు మాత్రం ఉండకూడదని నా ఉద్దేశము. ఇతర కమిటీలలో అతడు ఉండవచ్చు గాని, కనీసం ప్రసిడెంటును ఎన్నుకొనే సందర్భంలోనైనా ఓటింగు హక్కు ఉండకూడదనే నా ఉద్దేశము. ప్రభుత్వము ఈ పంచాయితీ కమిటీల ఎన్నికలు చేస్తున్నారే గాని వెంటనే సమితి బ్లాక్ ఎన్నికలు చేసే ఉద్దేశంలో లేరు. వారి ఇష్టంవచ్చినప్పుడు అవి చేయాలనే ఉద్దేశంతో ఉన్నారు. జవగామ తాలూకాలో చాలా ప్రాంతాలలో ఈ పంచాయితీ కమిటీలను supersede చేయాలని, వాటిని రద్దుచేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. దేవరుట్ల, అనకాపురం గ్రామాలలో ప్రయత్నాలు అప్పుడే జరుగుతున్నాయి. అందుకని, వెంటనే సమితి ప్రసిడెంటు ఎన్నికలు జరిగితేనే, ఈ అవకాశాలు ఉంటాయి. ఎప్పుడో 1,2 జరుగుతాయి, ఎక్కువ అవకాశాలు దీంట్లో ఉండవని మినిస్టరుగారు చెప్పారు. కాని వెంటనే మనం బ్లాక్ సమితులు ఏర్పాటు చేయడంలేదు. కనుక ఈ విధంగా కమిటీలను రద్దుచేసి కలెక్టరుచేత nominate చేయించే అవకాశం ఉన్నది. అందుచేత కనీసం ప్రసిడెంటు ఎన్నికల సందర్భంలో ఓటు ఇచ్చేహక్కు ఈ nominate చేయబడిన సభ్యులకు లేకుండా ఉండాలని నా ఉద్దేశ్యము. దీనినైనా కనీసం మంత్రిగారు ఒప్పుకోవాలని మనవి చేస్తున్నాను.

* శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, నేను ఇప్పుడే ఈ విషయంగురించి చెప్పాను. పంచాయితీ supersede అయ్యేటటువంటి పరిస్థితిగాని, dissolve అయ్యే పరిస్థితిగాని చాలా rare అని చెప్పాను. శ్రీమతి కమలాదేవిగారు ఏదో ఎవరి ఇష్టంవచ్చే వారు ఏప్పుడు పడితే అప్పుడు supersede చేసేటట్లు మాట్లాడారు. అదిఅనలు చట్టరీత్యావిరుద్ధం మంత్రిగారికి ఇష్టంఉన్నా, ఇంకొకరికి ఇష్టం ఉన్నా, supersede చేయడం అంత సులభంకాదు. ఈవేళ ఎన్నిక అయిందను కోండి. రేపుమాపో వీళ్ళ supersede చేస్తారు, ఏమిచేస్తారు అది ఎట్లా సాధ్యం అవుతుంది? అది అయ్యేటటువంటిదని కాదు. ఊరికే ఏదో అమ్మాయాలు పెట్టుకొంటే ప్రయోజనంలేదని మనవిచేస్తున్నాను. ఒకవంటి situations arise కావు. Supersede చేయాలన్నా dissolve చేయాలన్నా ఏవో కారణాలు ఉండాలి. పిటిషన్లు లేకుండాపోవాలి, లేకపోతే misappro-

priation ఉండాలి. ఇంకా అనేక మైఫటువంటి కారణాలు ఉన్నాయి. అవన్నీ పంచాయితీచట్టములోనే ఉన్నాయి. కాబట్టి ఎవరో ఏదో నిద్రలోనో, మేల్కొనో ఏదో చేస్తామంటే అటువంటి అనుమానాలు పెట్టుకోవద్దని మనవిచేస్తున్నాను. రెండవది, ఒక గ్రామం నుంచి supersede అయినదానినుండి ఒక మెంబరును nominate చేయమని అన్నాము అనుకోండి నీవు ప్రసిడెంటుగా ఉండేదానికి వీలులేదు, వైస్ ప్రసిడెంటుగా ఉండేదానికి వీలులేదు, నీకు వోటింగు హక్కు లేదు అంటే ఎవరు వస్తారు? ఆ గ్రామం తరపున ఎవడు వచ్చి అక్కడ ఆ కార్యక్రమంలో పాల్గొంటాడు? కనుక అది అర్థంలేనటువంటి మాట. కాని మీరు ఇదివరకు చెప్పినటువంటి మాటకు నేను అంగీకరిస్తాను అంటే nominate చేయబడిన సభ్యుడు అక్కడ ప్రసిడెంటుగా గాని, వైస్ ప్రసిడెంటుగా గాని ఉండడానికి వీలులేదని పెట్టడానికి నేను అంగీకరిస్తాను. కాని మెంబరుగా ఉంటే, కనీసం వోటుకూడా చేయడానికి కూడా హక్కులేదంటే అది న్యాయమైన మాట కాదు. ఆవిధంగా చేయడానికి వీలులేదు. అసలు దానికి బదులు నీవు రావద్దు అంటే బాగుంటుంది కనుక నేను మనవిచేసినట్లుగా అయితే దానిని అంగీకరిస్తాను అటువంటి సవరణను నేను గాని, మాలో ఇంకొకరు గాని move చేస్తామని మనవిచేస్తున్నాను.

మిష్టర్ స్పీకర్ : కాబట్టి మీరు దానిని spirit లో ఒప్పుకొంటున్నారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి : అది కాదండి, వారు చెప్పడంలో అసలు ఉద్దేశము voting హక్కు లేకుండానే ఉండాలని, ప్రసిడెంటు election లో గాని, co-option లో గాని.....

శ్రీమతి ఎ. కమలాదేవి : ఒక్క ప్రెసిడెంటు election లోనే.

Mr. Speaker : "But shall not have the right to vote in electing the President" అని అన్నారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అది ఒప్పుకోవడంలేదండి.

మిష్టర్ స్పీకర్ : ఇంక ఒప్పుకోనేది చేసే పనిటి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : Nominate చేయబడినవ్యక్తిండు ప్రెసిడెంటుగా నిలబడకుండా ఉండడం అనేది. అది చాలా ముఖ్యమైనది.

శ్రీ పి. మల్లారెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమనేటువంటి విషయం. Nominate చేయబడినటువంటి సభ్యులకు voting హక్కు ఇచ్చి ఆవిధముగా majority గా ఉండేవారని minority నే చేయమన్నట్లు ప్రమాదం ఉన్నది గనుక ఇది చాలా ముఖ్యమైనటువంటి విషయం కనుక poll పెట్టకూడదని

Mr. Speaker : The question is :

Add the following at the end of sub-clause (1) (b) of Clause 4 :

"but shall not have the right to vote in electing the Panchayat Samithi President."

The amendment was negatived.

Smt. A. Kamaladevi demanded a poll

The House divided.

Ayes : 38 Noes : 76.

The amendment was negatived.

Sri M. Rajeswara Rao : Sir, I beg to move :

In line five of sub-clause (1) (ii) of clause 2, for the words 'nominated by the District Collector to be the member representing such area', substitute the words "elected by the members specified in clause (i)".

Mr. Speaker : Amendment moved.

శ్రీ ఎం. రాజేశ్వరరావు : ఒక particular area కు అంతకుముందు పంచాయితీ లేనప్పుడు, I. G. of Local Administration notify చేసినచో, ఆ పంచాయితీ area కు representation ఇవ్వడంకోసం, కలెక్టరు నామినేట్ చేయవచ్చునని ఇప్పుడు ఉన్నటువంటి provision, బిల్లులో అవిధంగా కలెక్టర్ nominate చేయకుండా పంచాయితీసమితి సభ్యులే ఆ area లో నివసిస్తున్న ఒక సభ్యుని ఎన్నుకొనే హక్కు సమితిసభ్యులకు ఇవ్వమని నా సవరణ.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఒప్పుకోము.

శ్రీ ఎన్. వెంకయ్య (ఆద్దంకి) : ఈ సవరణ నేనుకూడా ఇచ్చియున్నాను.

మిస్టర్ స్పీకర్ : మీ సవరణలో కొంచెం భేదం ఉన్నది. అది వేరుగా పెడతాను.

Mr. Speaker : The question is :

"In line five of Sub-clause (1) (ii) of Clause 2, for the words 'nominated by the District Collector to be the member representing such area', substitute the words "elected by the members specified in Clause (i)."

The amendment was negatived.

(Amendment of Messers: P. Rajagopal Naidu and N. Venkayya).

శ్రీ ఎన్. వెంకయ్య : అధ్యక్షా, ఈ పంచాయితీ సమితులు సంపూర్ణంగా ప్రజాస్వామికంగా ఉండాలని అంగీకరించినప్పుడు దీంట్లో పరోక్షంగా nomination పద్ధతి ప్రవేశ పెట్టి 1, 2 ఓట్లలో ఎన్నుకోబడే ప్రసిడెంటు ఎన్నుకోబడకుండా తారుమారు చేసే పరిస్థితి ఏర్పడుతుంది. అందులో జిల్లా అధికారిగా ఉండి, ప్రధానంగా పరిపాలనాబాధ్యత వహించినటువంటి కలెక్టరు ఇందులో జోక్యము కలిగించుకొని nomination చేయడం చాలా అసమంజసమైన విషయం. స్థానిక విషయాలలో జోక్యం తీసుకొనేదానికి ఇవి తావు ఇస్తుంది అందుకని ఈ సవరణను తప్పకుండా మంత్రిగారు ఆమోదిస్తారని ఆశిస్తున్నాను.

Mr. Speaker : This amendment need not be moved as it is not necessary.

రాజగోపాలనాయుడుగారి సవరణ ఏమని ?

శ్రీ పి. రాజగోపాలనాయుడు : పంచాయితీలు ఏర్పాటు చేసినప్పుడు, తప్పనిసరిగా, ప్రెసిడెంటు ఎన్నికయినటువంటివాడే అక్కడ ఉండాలని మా అభిప్రాయం.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : పంచాయితీ లేదని ఒకర్ని నామీనేట్ చేస్తే ఆయన నాలుగు అయిదు నెలలు ఎన్నికలు జరిగేదాకా ఉంటాడు. ఎన్నికలు జరిగి ఎవరైనా ఎన్నిక అయినవస్తే automatic గా nominated ఆయన ఇంటికి పోతాడు. అందువలన యీ సవరణ అనవసరం.

మిస్టర్ స్పీకర్ : రాజగోపాలనాయుడుగారి సవరణ అనవసరమనుకుంటున్నాను. This amendment is unnecessary. I am disallowing it.

Sri A. Yeruku Naidu : Sir, I beg to move:

"In Sub-clause (1) (iii) (c) of Clause 4, for the words 'if their population of that Block' substitute the words 'if there is no member belonging to Scheduled Tribes in the Panchayat Samithi.'"

Mr. Speaker : Amendment moved.

శ్రీ ఎ. ఎరుకనాయుడు : అధ్యక్షా, కొయ్యాలగ్రేస్ట్ లో ప్రతినిధ్యం లేనప్పుడు ఇక్కడ మరలా పెట్టారు. Last census [1951] prescribed

percentage of population ఉంటేనే వారికి ప్రాతినిధ్యం యివ్వాలనిఉంది. షెడ్యూల్డు ట్రైబ్సు వెనుకబడ్డవారు కాబట్టి percentage ప్రశ్న లేకుండా, పంచాయతీ సమితికి ఒకరిని ఎన్నుకోవాలనే ప్రొవిజన్ పెట్టుటకు అమెండ్ మెంట్ అంగీకరించమని కోరుతున్నాను.

శ్రీ డి. సంజీవయ్య : అన్ని చోట్ల tribal people లేరు. రాయల సీమలో లేరు.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి : Tribal people లేనిచోట్లు ఉన్నవి. వంద, రెండువందల మంది ఉన్నచోట్లు ఉన్నవి. ఆ నెంబరు fix చేసుకొని representation పెట్టుకొంచాము. ఇప్పుడు ఇది అవసరంలేదు

Mr. Speaker : The question is :

"In Sub-Clause (1) (iii) (c) of Clause 4, for the words 'if their population...of that Block', substitute the words 'if there is no member belonging to Scheduled Tribes in the Panchayat Samithi.'"

The amendment was negatived.

Sri V. Visveswara Rao : Sir, I beg to move :

For Sub-Clause (1) (ii) of Clause 4, substitute the following :

"for every such area in the Block not comprised within the jurisdiction of a Panchayat or a Town Committee as a unit for constitution of Panchayat or a person residing in that area be elected by adult franchise shall represent such area."

Mr. Speaker : Amendment moved.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అధ్యక్షా, ఇంతకుముందు మంత్రిగారు చెబుతూ ప్రజాస్వామ్యబద్ధంగా కావాలన్నారు. అయితే యీ క్లాజులో ఏదానిలో అర్థం కావడంలేదు. క్లాజులను చాల కీపిచేశామని నిన్న మంత్రిగారు చెప్పారు. అందువల్ల ఈ క్లాజు క్లాజులన్ కీపిచేస్తే నేతిబీర కాయలో నెయ్యిలాగ లేకుండా పోతుందని చెబుతున్నాను. కాబట్టి ప్రజలు ఎన్ను కొన్నవారినే వెట్టమని కోరుతున్నాను. ఈ three tier system లో గ్రామ సభలు యిస్తే వాటిలో సభ్యులుగా ఉండి ఓటు యిచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. కాబట్టి కొద్దిమంది ప్రజలు చేసుకుంటూ వస్తున్న ప్రజలందరూ కలసి ఎన్నుకొన్నవారిని represent చేసే విధంగా ప్రజాస్వామ్యానికి పటుత్వం వుండాలంటే అవకాశము కలుగ

జేస్తున్నారో ఇక్కడకూడ అటువంటి అవకాశం కలగజేయడానికి వీలుంటుంది. కాబట్టి అట్లా చేయమని కోరుతున్నాను

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి కడమ పంచాయితీలలో సభ్యులు ఎన్నుకొన్న అధ్యక్షులు వస్తారు. ఈ అమెండ్ మెంట్ వల్ల ఏమవుతుందంటే ప్రజలచేత డైరెక్టుగా ఎన్నుకోబడి రావలసివస్తుంది. చాల discrimination ఉంటుంది అందువల్ల ఇది మంచిదికాదని మనవి చేస్తున్నాను.

Mr. Speaker : The question is :

"For Sub-clause (1) (ii) of Clause 4, substitute the following :

"For every such area in the Block not comprised within the jurisdiction of a Panchayat or a Town Committee as a unit for constitution of Panchayat or a person residing in that area be elected by adult franchise shall represent such area."

The amendment was negatived.

Sri P. Narasinga Rao : Sir, I beg to move :

"Delete Proviso (b) of Sub-clause (4) (1) (i)."

Mr. Speaker : Amendment moved.

శ్రీ పి. నరసింగరావు : అధ్యక్షా, ఈ proviso ను delete చేయమని నవరణ యున్నది. మంత్రిగారు చెబుతూ పూవర్ సిడ్ చేయవలసిన అవసరం రాదని, exceptional case లో వస్తుందని అన్నారు ఏ మూడు నెలలకో, ఆరు నెలలకో ఆ పరిస్థితి వచ్చినప్పుడు ఆ exception ను ఆపకాశరగా తీసుకొని nominate చేయవలసిన అవసరం లేదని నేను భావిస్తున్నాను. ఈ (b) (c) క్లాజెస్ ద్వారా ప్రభుత్వము ఎప్పుడైనా block సమితులలో balance ని upset చేయడానికి అవకాశం కల్పించ బడుతుంది. ఒక ప్రక్క పూవర్ సిడ్ చేసే పరిస్థితి రాదేరాదని చెబుతున్నారు. Democratic decentralisation ను ప్రోత్సహిస్తామని చెప్పుకొంటున్నారు. ఈని వానికి concrete గా రూపం రువ్వవలసి వచ్చినప్పుడు దానిని యిటువంటి provisions ద్వారా circumvent చేస్తున్నారు. ఈ విధంగా కొన్ని పంచాయితీలలో ఎలక్షన్లు జరపకుండా nominate చేయవచ్చును. రెండవది మూవర్ సిడ్ చేసినా nominate చేసే అవకాశమున్నది కాబట్టి మూ (b) సబ్ క్లాజు superfluous అని దీని తొలగించుచున్నాము. దీనిని తొలగించవలసిన అవసరం రాదని ప్రభుత్వం అనుకొన్నట్లయితే ఇది రెండో కారణం చెప్పే anomaly లాంటి ఏమీ ఉండదు. కాబట్టి దీనిని proviso delete చేయవలసి కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అంగీకరించుటకు వీలులేదు. ఇదివరకే కారణాలు మనవిచేశాను.

Mr. Speaker : The question is :

"Delete Proviso (b) of Sub-clause (4) (1) (i)."

The amendment was negatived.

Sri P. Narasinga Rao : Sir, I beg to move:

Delete Sub-clause (ii) of Clause 4 (1).

Mr. Speaker : Amendment moved.

శ్రీ పి నరసింగరావు : అధ్యక్షా, ఇదికూడ అదేవిధముగా ఉన్నది. మొత్తం villages ను town committees గానో Panchayat Committees గానో delimit చేసి elections జరుపుతున్నారు. అటువంటి contingency ఎప్పుడూ రానేరాదని ఒక వైపు చెప్పుకొంటూ రెండో వైపు అటువంటి అవకాశం కల్పించడం ఆశ్చర్యంగా ఉన్నది. అందువల్ల అది కూడ superfluous గానే ఉన్నది. ఉపయోగించవలసిన అవసరం లేని clauses దీనిలో పెట్టి పెద్దగా చేయడం తప్పకే వేరే ఆర్థములేదు. అందువల్ల దీనిని కూడ delete చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అంగీకరించుటలేదు.

Mr. Speaker : The question is :

"Delete Sub-clause (ii) of Clause 4 (1)."

The amendment was negatived.

Sri P. Narasinga Rao : I beg to move: "In sub-clause (iii) of clause 4 (1) after the words 'in the prescribed manner', insert the words 'according to the principle of proportional representation'."

Mr. Speaker : Amendment moved.

శ్రీ పి నరసింగరావు : అధ్యక్షా, మున్సిపాలిటీ ఎన్నికలను, బ్రహ్మోద్దేశించి ప్రవేశపెట్టిన ప్రతిపాదనలో ఎన్నికలను ఒప్పుకోలేదు, మీనిసిపాల్టీ లాంటి సంస్థలకు ప్రతినిధులుండరు కాబట్టి. అని చాలా మంది సభ్యులు చెప్పారు. మరి మున్సిపాలిటీలో కూడ ఎన్నిక కొచ్చినప్పుడు ఎన్నికలు జరుగుతున్నవి. ఈ బిల్లులో కూడ ఎన్నిక కొచ్చినప్పుడు ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు జరుగుతాయి కాబట్టి ఎన్నికలు జరిగే పద్ధతిలో ఈ సవరణ ప్రవేశపెట్టాను. వివిధ పార్టీలవారు

పంచాయతీ అధ్యక్షులుగా ఎన్నికై, సమితి సభ్యులుగా వస్తారు వారివారి పార్టీలయొక్క బలాన్నిబట్టి ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతిన ఐదుగురు సభ్యులను కో-ఆప్ట చేసుకొంటే (ఎలక్ట చేసుకొంటే). డైరెక్టు ఎన్నికలద్వారా పంచాయతీ అధ్యక్షులై సమితి సభ్యులైనవారిలో ఉన్న సింపుల్ మెజారిటీని అవ్సెట్ చేయకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది. ఇది పూర్తిగా డెమొక్రటిక్ ప్రిన్సిపుల్ మనం అనేక కమిటీలను ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతిమీద ఏర్పాటుచేసుకొంటున్నాము ఎన్నికల సమస్య లేకుండా, పార్టీ నాయకులు కలిసి, ఆలోచించుకొని సభ్యుల పేర్లు ఇవ్వటం జరుగుతుంది. కాబట్టి సమితిలలో కూడ ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతిమీద సభ్యులను కో-ఆప్ట చేసుకొనేటట్లు పెడితే, యీ ఎన్నికల సమస్య రాకుండానే, వివిధ పార్టీలవారు కలిసి, వారి పార్టీ బలం ప్రకారం సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకొనే పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి యీ ప్రిన్సిపుల్ను మంత్రిగారు ఒప్పుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : దీనిని గురించి నేను మొన్ననే వివరంగా మనవి చేశాను. వారి సవరణను అంగీకరించటానికి వీలులేదు.

Mr. Speaker : The question is :

"In sub-clause (iii) of clause 4 (1) after the words 'in the prescribed manner', insert the words 'according to the principle of proportional representation'."

The amendment was negatived.

Sri K. L. Narasimha Rao : I beg to move :

"In Sub-clause (1) (iii) of Clause 4, insert the words : 'by secret ballot' between the words 'be elected' and 'in the'."

Mr. Speaker : Amendment moved.

శ్రీ కె. యల్. నరసింహారావు : అధ్యక్షా, ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ అంటే మంత్రిగారికి ఏదో బూతవరంగా ఉంది. ఎక్కడ ఎలక్షన్స్ ఉన్నవో అక్కడ "ఎలక్షన్స్" అని మాత్రమే అంటున్నారు. ఇప్పుడు ప్రభుత్వంవారు అవలంబిస్తున్న విధానము మాప్లూంచలు. వీరు సెక్రెట్ బాలట్ ఎందుకు వద్దంటారు? వోట్ తీసుకొస్తే ఏమౌతాయని, వీరు తీసుకొస్తున్నారా? ఇదే అయిపోతుందని, వారు వస్తారని భయపడుతున్నారు. అంధ్రప్రదేశంలో పంచాయితీ ఎలక్షన్స్ చేయకుండా వదిలిపెట్టారు. ఎందుకంటే మాకు ఏ సమితి ప్రెసిడెంట్ పదవులూ వద్దని వారికి తెలుసు. అందుకనే వారు ఎన్నికలు పెట్టలేదు. కాని

చోట్ల ఆఫీసర్స్‌ను పంపించి, టూథర్డ్ పాప్యులేషన్ చేతులెత్తేపద్ధతి కావాలంటున్నట్లుగా కనబడుతోంది అనే సిపార్సుమీద కొన్ని గ్రామాలలో చేతులు ఎత్తే పద్ధతిలో ఎన్నికలు పెట్టటానికి ప్రయత్నం చేసిన ఘటనలు కూడ ఉన్నాయి. ఎన్నికలు జరిగేటప్పుడు, కనీసం - సీక్రెట్ బేలట్ అయినా పెట్టండి. ప్రపోర్షనల్ రిప్రజంటేషన్ పద్ధతిని ఒప్పుకోటానికి మంత్రిగారు సిద్ధంగాలేరు. ప్రతి పఱాలవారికి స్థానం కల్పించటానికి మంత్రిగారు సిద్ధంగాలేరు. గ్రామాలలో బేక్‌వర్డ్‌గా ఉన్నవారికి, మైనారిటీగా ఉన్నవారికి స్థానం కల్పించటానికి మంత్రిగారు సిద్ధంగాలేరు. తమ ఇష్టంవచ్చిన ప్రతినిధిని ఎన్నుకొని పంపించే అధికారం కాన్‌స్టిట్యూషన్ ప్రకారం అక్కడి ప్రజలకు ఉందికాబట్టి, సీక్రెట్ బాలెట్ పద్ధతిన ఎన్నికలు జరిపించుటకుగాను, నా సవరణను మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, వారు ప్రతిపాదించిన అమెండ్‌మెంట్ బాగుందిగాని, వారు చెప్పిన ఉపన్యాసం బాగుండలేదు. "ప్రిస్క్రైబ్డ్ మేనర్" అని మనం ఇదివరకే బిల్లులో పెట్టుకొన్నాము. దానిప్రకారం రూల్సులో "సీక్రెట్ బాలెట్" అని పెట్టుకొన్నాము. కాబట్టి, గౌరవసభ్యులు చెప్పింది రూల్సులో బ్రాకైట్ చేసుకొంటాము.

Sri K. L. Narasimha Rao : **On the assurance of the hon. Minister, I beg leave of the House to withdraw my amendment.**

The amendment was, by leave of the House, withdrawn.

Smt. C. Ammanna Raja : **Sir, I have an amendment as follows :**

"In Sub-clause (1) (iii) (a) of Clause 4, for the words : 'one woman' substitute the words: 'two women'."

దీనిని గురించి నిన్న జనరల్ డిస్కషన్‌లో చెప్పాను.....

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అధ్యక్షా, ఎంత లావు ఉన్నమెంటి ఆమెండ్‌మెంట్స్, లేవు తీసుకోలేదాము.

మిస్టర్ స్పీకర్ : మాటని రేటిఫై చేస్తున్నారా?

శ్రీ ఎం. వాసిక్కరరావు : క్లాజు 3-బి-బి లోకి అమెండ్‌మెంట్ ఇచ్చాను. ఒక పంచాయితీసమితి పరియాలో 50 వేల జనాభా ఉన్నట్లయితే, అందులో 25 పంచాయితీలు ఉంటే, ఆ సమితిలో 25 మంది సభ్యులు (ఒ

గ్రామాల పంచాయితీ ప్రెసిడెంట్లు) ఉంటారు. అంటే, ఒక మెంబరుకు 2,500 మంది జనాభా ఉంటారు. 2,500 మందికి ఒక సభ్యుడువచ్చినట్లయితే - ఆ ఏరియాలో 10 వేలమంది హరిజనులుఉంటే - 2,500 మందికి ఒక మెంబరు ఉన్నాడుకాబట్టి - పదివేలమందికి 2,500 చొప్పున నలుగురు హరిజనమెంబర్సు అక్కడవచ్చేటట్లు - ఈ నలుగురిలో సమితి సభ్యులుగా హరిజనులు (గ్రామ పంచాయితీ ప్రెసిడెంట్లుగా) ఎవరైనా వచ్చిఉంటే, వారిని మినహాయించి, మిగిలినవారిని (ఇద్దరు హరిజనులు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్సఅయి సమితి సభ్యులుగా వస్తే, మిగిలినఇద్దరిని) కో ఆప్ట్ చేయవలసింది అని నా అమెండ్ మెంట్ ఉన్నది నా అమెండ్ మెంట్ చదివి వినిపిస్తాను.

"Such number of persons including members specified in Sub-clauses (i) and (ii) from amongst the Scheduled Castes, that their proportion to the Scheduled Castes population shall be nearly equal to the proportion of the members specified in Sub-clauses (i) and (ii) to the total population in that Block on the basis of the latest census figures as may be declared by the District Collectors."

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : అది ఒప్పుకొనే వద్దకి కాదనుకోండి. వాటికి సంబంధించిన అమెండ్ మెంట్స్ రేపు కన్సిడర్ చేద్దాము.

Smt. C. Ammanna Raja : I will speak a few words, Sir, so that it may help the hon. Minister to come to a decision.

Mr. Speaker : So, you want to argue your case now.

Smt. C. Ammanna Raja : Yes, and leave the matter to them to decide.

Mr. Speaker : All right.

శ్రీమతి సి. అమ్మన్నరాజా : దానినిగురించి మంత్రిగారికి ఉన్నటువంటి భయం పోతుతెలుసు. హరిజనులు, షెడ్యూల్ ట్రైబ్స్వారుకూడ "మాకు రెండుసీట్లు కావాలి" అని అడిగితే ఏమవుతామని చాలా భయపడుతున్నారు. బల్వంతరాయ్ మెహతా కమిటీరిపోర్టులో ఉన్నది చదువుతాము.

"These elected representatives will co-opt two women who are interested in work among women and

childern. Where the population of Scheduled Castes exceeds 5 per cent of the total population of the Panchayat Samithi area, one person belonging to a Scheduled Caste shall be co-opted...."

అని వారుకూడ వ్రాశారు. వారికి ఉన్న భయం తీరుతుందని అనుకొంటాను. మేము అడిగింది వారిరిపోర్టులో ఉన్నదానికంటె ఎక్కువఅయిన విషయంకాదు. కాబట్టి ఇది పేసినట్లయితే న్యాయమే అవుతుంది కాని. అన్యాయం కాదు. చేయకపోతే అన్యాయం అవుతుంది. ఈబిల్లు బల్వంతరాయ్‌కమిటీ రిపోర్టుపైన ఆధారపడి చేయబడింది. కాబట్టి వారు ఆవిధంగా భయపడవలసిన అవసరం లేదు. కూర్మయ్యగారు, రామేశ్వరరావుగారుకూడ "తమకు రెండుసీట్లు కావాలని" కోరుతారని నాకూ తెలుసు. మాకు పార్లమెంట్‌లో, జెజిస్లేచర్స్‌లో రిజర్వేషన్ అక్కరలేదని అన్నాము. విశాలమైన పరియూ ఉన్నచోట, మేము ఎలక్షన్స్‌లో నిలబడి రావటానికి అవకాశం ఉంటుంది. మామీద ప్రజలకు అభిమానం ఉన్నది. మేము నీతికి అభిమానానికి కట్టుబడిఉంటామని. ప్రజలకు మామీద ఇప్పటికీ అభిమానంఉంది. పరియూ ఎక్కువఉన్నచోట్ల మాకు భయంలేదు. మేము మా నియోజకవర్గాలలో కష్టపడి ప్రజల అభిమానం సంపాదించి, ఎక్కువవోట్లు తీసుకువచ్చినసంగతి అందరికీ తెలుసు. కాని, పంచాయితీ సమితులలో స్త్రీలు ఎక్కువగా రావటానికి అవకాశంలేదు. వారు ఎన్నికలలో నిలబడి గ్రామాలలో వారు నిలబడటంకష్టం. వారు గ్రామాలలో తమ బంధువులతో, బానమరుదులతో, అన్నదమ్ములతో పోటీచేయవలసివస్తుంది. అందుచేత వారు గ్రామాలలో ఎన్నికలలో నిలబడరు. పురుషులు చాలా పోర్టుపరులు. స్త్రీలను రానివ్వరు. (interruption) మీరు protest కాదు. అందరికీ తెలిసిన విషయమే.

మిస్టర్ స్పీకర్ : నేను వారితో ఒప్పుకొంటున్నాను.

Smt. C. Ammanna Raja : Thank you, Sir. Kindly excuse me and allow me to read a few sentences from the Balvanthray Mehta Committee Report. It says:

"The Planning Commission, in their Fist Five Year Plan seeks to initiate a process of transformation of the social and economic life of the villages. . . It is designed to promote better living for whole community with the active participation and, if possible, on the initiative of the community; but if this initiative is not forthcoming, by the same use of techniques for arousing and stimulating it in order to secure its active and

enthusiastic response'.....The community projects are of vital importance 'not so much for the material achievement that they would bring about but much more so, because they seem to build up the community and the individual and to make the latter the builder of his own village centres and of India in the larger sense'."

ఇది వారి పరిపాలన కోసం educate కావడానికి కొద్దికొద్దిగా అలవాటు పడడానికి, బాధ్యతలు తెలుసుకోడానికి క్రమంగా వాళ్ళను దీనిలోకి initiate చేయడానికిగాను గ్రామపంచాయితీలు, సమితులు, జిల్లాపరిషత్తులు ప్రారంభింప బడుతున్నట్లుగా తెలియచున్నది. I am reading from the Balvantharay Mehta Committee Report They have quoted the Prime Minister's speeches etc. మనమందరం సమానమైన హక్కులుపొందిఉండాలి సమానమైన interest తీసుకోవాలి. సమానమైన అభివృద్ధిలోకి రావాలి, బాధ్యతలు గుర్తించాలి అన్నట్లయితే ఈ అవకాశాలు వారికి యివ్వవలసి ఉంటుంది. గ్రామాలలో పరిస్థితులు మనకందరకు తెలుసు. Andhra area లో ఒక్కొక్కరికి పంచాయితీలో ఒక్కొక్క lady member co-option వల్ల ఉన్నారు వారు పదిమందిలోనికి రావడానికి భయపడుతూ ఉంటారు అంతా తెలిసినవాళ్ళే ఉంటారు. అందుచేత పెద్ద మనుష్యులలోకి రావడానికి భయపడతారు. వారేదో ప్రక్కగా కూర్చుంటారని, Register పుస్తకం వాళ్ళ దగ్గరకే తీసుకువెళ్ళి సంతకం చేయించి తీసుకువస్తారని నేను విన్నాను. అందుచేత కనీసం యిద్దరు స్త్రీలు అయినా ఉంటే ఒకళ్ళ కొకళ్ళు ధైర్యం చేసుకుని నలుగురిలోకి రావడానికి వీలుఅవుతుంది. కాబట్టి యిది చాల న్యాయమైన కోరిక. ప్రతిదానికి మేము అడగడంలేదు. మా స్వంత హక్కులు కూడ వదులుకున్నాం. Reservations అక్కరలేదు. Legislatures అన్నిటిలో పోటీచేసే వస్తున్నాం. ఇది చాల సబబైనది, సమంజసమైన కోరిక. కాబట్టి మంత్రిగారు narrow-minded గా ఉండకుండా, వీళ్ళు మన మాట వింటారు కాబట్టి ఏమిచేసినా ఫరవాలేదు, వాళ్ళు మితిమీరరు, హద్దులలో ఉంటారు అనే ఆ advantage తీసుకోకుండా ఒప్పుకోవాలని కోరుతున్నాను

Smt. Masooma Begum (Pathergatti): Mr. Speaker, Sir. I stressed upon this point yesterday and we had also spoken to the hon. Minister for Planning. Evidently he has something to say because he wants us to postpone the discussion for tomorrow. In this sub-clause of the report it is said : "Besides the representatives of village institutions, there should be

some others also; for instance, there should be *women.*" It does not say 'woman'. As women form a very important part of our Society they should be given their rightful place.

As Smt. Ammanna Raja has already very strongly put it in Telugu, I need not say any thing further, except that we hope and wish that the hon. Minister for Planning will consider and accept our amendment. Unless the 50% of women are well represented and unless due recognition is given to women, no Nation can progress.

*శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ (అమ్మం - జనరల్) : అధ్యక్షా, అమ్మన్న రాజాగారు move చేసిన amendment తో నేను ఏకీభవిస్తున్నాను వారు చెప్పిన arguments కూడ సబబుగానే ఉన్నాయి. పురుషులు స్వార్థపరులు అన్న విషయంలో అపార్థంచేసుకోవద్దని మంత్రిగారిని కోరుతున్నాను అందరు పురుషులు అటువంటివారు అయినా కాకపోయినా అధ్యక్షా, మీరు మాత్రం స్వార్థపరులు కారు. స్త్రీలకొరకు మీరు ఎంతో సేవ చేశారు Drafters of the Constitution కూడ స్వార్థపరులుకారు స్త్రీలకు సమానహక్కులు ఇచ్చారు. Constitution Article 15 లో "Nothing in this Article shall prevent the State from making any special provision for women and children" అన్నారు. అలాంటి హక్కుకూడ ఉన్నది. Fundamental rights లో స్త్రీలకు ఇటువంటి అవకాశాలు కలిగించారు. ఇన్ని అవకాశాలు ఉన్నా కూడ మన House లో 302 మంది member లలో 14 మంది స్త్రీలే ఎందుకు ఉన్నారు ? దీనిని బట్టి ఒక విధంగా పురుషులు స్వార్థపరులే అనిపిస్తుంది. వీరో కాంగ్రెసువారి పుణ్యమా అని 100 కి యింతమంది స్త్రీలు ఉండాలనబట్టి యింతమందిమయినా ఉన్నాం. లేకపోతే అదికూడ నమ్మకంలేదు. జనాభాలో 100 కి 50 మంది స్త్రీలు ఉన్నారు కనుక దేశాభ్యుదయ కార్యక్రమాలలో వారుకూడ భాగ్యస్వామ్యం చాల అవసరం. ఒక్కొక్క పంచాయితీ సమితిలో 10 మంది స్త్రీలు పత్యులుగా వచ్చినపాడు మాకు ఈ ఒక్క స్త్రీ nomination కూడ ఆక్కరలేదు. స్త్రీలు యింకా ముందుకు వచ్చేవరకు కనీసం యింక కొన్ని సంవత్సరాలవరకైనా ఇద్దరు స్త్రీలను nominate చేయాలి. ఇందులో un-democratic పద్ధతి ఏమి లేదు. ఇన్ని సంవత్సరాలుగా మేము ఎన్నో బాధలు పడ్డాం, ఇంకో 50 సంవత్సరాలవరకు మేము ఏమన్నా బాధలు పడవచ్చు, ఇక ఏమాత్రం చెప్పనక్కరలేదు. లేపు చెబుతామన్నారు మంత్రిగారు, స్వార్థపరులు ఉన్నందుకు అపార్థం చేసుకోవద్దని కోరుతున్నాను.

శ్రీ ఎన్. లక్ష్మణదాస్ : వారు లేచి తమరిని పొగిడి ఇంకా పెద్దలందరిని పొగిడి, పురుషులు అంతా స్వార్థపరులని general remark pass చేయడం బాగాలేదు. నిజంగా ఆడవాళ్ళు పూనుకుంటే 100 కి 60 సీట్లు కూడ సంపాదించుకోవచ్చు గదా! అలాంటప్పుడు పురుషులు స్వార్థపరులు అని general remark pass చేయడం బాగాలేదు

మిస్టర్ స్పీకర్ : ఇక్కడ ప్రతివారు Speaker ను పొగుడుతారు అట్లాగే పొగిడింది. Speaker కాకపోతే నన్నేమి అనదు. Speaker న్ను గనుక మాట్లాడనివ్వనని భయం వాళ్ళకు. కొంచెం పొగిడితే ఇంకా రెండు నిముషాలు ఎక్కువ మాట్లాడనిస్తానని మీరు పొగుడుతారు. వారు పొగుడుతారు అందు వల్ల ఫరవాలేదు. Speaker కాకుండా నన్ను పొగిడితే అప్పటిమాట. కనుక అదంతా వదిలివేయవచ్చు.

శ్రీ కె. సుబ్బారావు (హిందూపూర్-జనరల్): ఈ రోజా తీర్మానానికి ఒక అవకాశం ఉన్నది. Social Services కు two seats ఉన్నాయి. అందులో ఒక స్త్రీ తప్పుకుండా ఉండవలెనని చెపితే సమస్య తీరిపోతుంది.

మిస్టర్ స్పీకర్ : తరువాత చూద్దాం. ఇప్పుడేమి అక్కరలేదు. రేపటికి వాయిదా వేస్తారు.

శ్రీ కె. ఎల్. వరసింహారావు : (a) and (b) రెండు క్లాజులు రేపటికి వాయిదా వేస్తున్నారు. Bundle of amendments చూడడంతో వాటిని sort చేయడంలో కొద్దిగా ఆబ్బంది అయినట్లు ఉన్నది. కొన్ని amendments మూవ్ కాలేదు. వాటినికూడ రేపు తీసుకోడానికి అవకాశాలు.....

మిస్టర్ స్పీకర్ : ఇంకొక అరగంటదాకా ఇప్పుడు కూర్చుంటాము. అనికూడ సమ్మతాయి.

శ్రీ కె. ఎల్. వరసింహారావు : అవి print అయి రాలేదు. అవికూడ రేపు వచ్చే పరిస్థితి చేస్తే.....

మిస్టర్ స్పీకర్ : చూద్దాం.

శ్రీ ఎమ్. రామేశ్వరరావు : Scheduled castes, Women representatives గురించి రెండు clauses reconsider చేయమన్నందుకు సంతోషం. వారి చాలా మంది considered చేసినా మనము ఎక్కువమెజార్టీతో ఓడిపోతారో ఆ భయం వల్ల వారు మీనుంచే decision ఇవ్వాలని కోరినట్లు, ప్రజలందరూ ఎన్నుకోవడానికి అవకాశం ఉండాలని కోరినట్లు ఉన్నది. కాబట్టి ఆ clauses ఇవ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : దేవు ఇవ్వడానికి వారు, నేను, agree అయినాము. స్త్రీలు ఇవ్వాళ్టి నుంచి కూర్చుండాని పట్టుదల పట్టారు. అందువలన మనమందరం కలిసి ఒప్పుకున్నాం.

Sri V. Visweswara Rao : I beg to move:

"In proviso (b) of Sub-Clause (1) (i) of Clause 4 for the words 'the District Collector shall nominate..... representing such area', substitute the words 'a person appointed by the Government in place of the superseded or dissolved Panchayat or Town Committee shall represent the village in the Panchayat Samithi without a voting right.'"

Mr. Speaker : Amendment moved.

శ్రీ వి. విశ్వేశ్వరరావు: Supersede చేసినవాట్లగాని, dissolve చేసినచోట గాని ఏమిచేయాలి అని మంత్రిగారు ప్రశ్నించడం జరుగుతున్నది. Dissolve చేసినచోట supersede చేసినచోట ఎవరినో ఒకరిని పెట్టాలిగదా, లేకపోతే ఆ villages unrepresented గా ఉండిపోతాయని మంత్రిగారు అభిప్రాయం వెల్లడిస్తున్నారు. ఈ supersession కూడ permanent కాదు కొద్ది కాలికమే. 6 నెలలో, 8 నెలలో, మళ్ళీ elections జరుగుతాయి. సామాన్యంగా supersede చేసినచోట్ల Executive Officer నో, పంచాయితీ ఆఫీసర్ నో, Group Assistant నో ఎవరో ఒకరిని Government Officer నే వాటిని తాత్కాలికంగా చూడమని చెప్పడం జరుగుతున్నది. Special Officer ను కూడ appoint చేయడం జరుగుతుంది. ఈ Special Officer కూడ officer వోటులో ఉన్న వ్యక్తే. కాబట్టి officer వోటులో ఉన్న వ్యక్తి ఇక్కడికి వెళ్ళి vote చేయడం న్యాయము, ధర్మము కాదు. కాబట్టి officer కు voting హక్కు లేకుండా చేయాలని నేను చెపుతున్నాను.

ఒకవేళ ఏ కారణముచేతనైనా పంచాయితీనైనా supersede చేస్తే ఆక్కడ appoint చేయబడే వ్యక్తి ఆఫీసరు అయివుండాలి. గనుక అతనికి అతనికి ఓటింగుహక్కు లేకుండా చేయవలసిందిగా కోరుతున్నాము. ఎందుకంటే అతను ఆఫీసర్ వోటులో వుంటాడు. ప్రాతినిధిగా వుండడు. గనుక అతనికి ఓటింగుహక్కును యివ్వకపోవడం న్యాయంగా వుంటుంది. కనుక దీనిని మంత్రిగారు అడిగికరంగా అని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : 'ఓటింగు హక్కు' అనేమాట మీరు మీ ప్రసంగంలో చేర్చి, మీ ప్రసంగంలో వున్న వర్డ్స్—'a person appointed by the Government in place of the superseded' అనుచోట ఒక ఆఫీసరు అన్నట్లు గనుక అతనికి ఇవ్వకూడదు అన్నారు మీరు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : సవరణ నెం. 41 లో 'without voting right' అన్నాను.

మిస్టర్ స్పీకర్ : అవును. మంత్రిగారు దీనికి ఒప్పుకుంటున్నారా !

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇందులో ఆఫీసరు అనే ప్రశ్నే ఉద్భవించదండి.

The Sub-Clause (b) reads :

"In the case of a superseded or a dissolved Panchayat or Town Committee, the District Collector shall nominate a person *residing in the area within the jurisdiction of such Panchayat or Town Committee* to be the member representing such area." The District Collector will nominate, where a Panchayat was dissolved or superseded, *a person residing in the area within the jurisdiction of such Panchayat*, etc.

మిస్టర్ స్పీకర్ : అక్కడ కాపురమున్న వెడితే ఏమంటారు మీరు ?

శ్రీ వి విశ్వేశ్వరరావు : ఇందులో మొత్తం రెండు వున్నవి. ఆ రెంటిలో కొంత వ్యత్యాసముంది. మంత్రిగారు సరిగా చూడలేదు. ఈ రెండింటిలో వ్యత్యాసమున్నది.

మిస్టర్ స్పీకర్ : Supersede చేసినప్పుడు దీనికి మంత్రిగారు ఒప్పుకుంటున్నారా !

శ్రీ డి. సంజీవయ్య : పంచాయితీ లేకపోయినా, పంచాయితీ supersede అయినా, పంచాయితీ dissolve అయినా ఆ పంచాయితీకి సంబంధించి కలెక్టరు ఎవరో ఒకరిని nominate చేస్తారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అభ్యంతరం, దీనివలన ఒక anomaly ఏర్పడుతుంది. పంచాయితీలను I. G P. గారు supersede చేస్తారు. ఆ తరువాత అక్కడి పనులను నిర్వహించుటకు ఒకరిని appoint చేస్తారు. కాని కలెక్టరు గారేమో యింకొకరిని nominate చేస్తారని అంటున్నారు. This is a very anomalous position and I request the Hon. Minister to reconsider this and see that something is done.

Three tier system అని, చెబుతున్నారు. పంచాయితీలోర్డు అభ్యంతరము సమితి తాలూకు వ్యవహారాలనుకూడా చూడాలని అంటున్నారు. అభ్యంతరపనులపై supervision మొక్కు అతనికి వుండాలని, co-ordination కు అవకాశంవుంటుందని మంత్రిగారు యింతకుముందు పలకూ చెబుతూ వచ్చారు.

కాని యిప్పుడే మంత్రిగారు చెప్పిన ప్రకారం యింతకుముందు తెలిపివన్నీ లేకుండా పోయే ప్రమాదం వస్తుంది. కనుక దీనిని తిరిగి ఆలోచించాలి. ఒకవేళ నా సవరణను మంత్రిగారు ఒప్పుకోనకపోతే మంత్రిగారే స్వయంగా ఒక సవరణను తీసుకొస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. గోపాలరెడ్డి : అధ్యక్షా, పాలుగు పంచాయితీలు supersede అయినప్పుడు ఒక డిప్యూటీ పంచాయత్ ఆఫీసరు Special officer అక్కడ వుంటాడు. కాని అతను పాలుగు పంచాయితీలను represent చేయడానికి వీలువుండదు. కనుక యీ amendment సవ్యంగా లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పింది కరెక్టు. ఎవరినో ఒక ఆఫీసరును తీసుకెళ్ళి అక్కడ పెట్టాలని మా వుద్దేశంకాదు. ఆ area ను represent చేయాలని చెప్పాము. అందుకని—

"...the District Collector shall nominate a person residing in the area within the jurisdiction of such Panchayat or Town Committee to be the member representing such area". So, an officer is not going to be nominated.

అన్నదానినిబట్టి ఎవరో ఆఫీసరును తీసుకొస్తారని అనుకోడానికి వీల్లేదు. వంతాయితీ సమితులలో గవర్నమెంటుకు సంబంధించిన సభ్యులెవరూ వుండరని మొదటనే చెప్పాము.

Mr. Speaker : The question is :

"In proviso (b) of Sub-clause (1) (i) of Clause 4, for the words 'The District Collector shall nominate... representing such area', substitute the words 'a person appointed by the Government in place of the superseded or dissolved Panchayat or Town Committee shall represent the village in the Panchayat Samithi without a voting right'."

The amendment was negatived.

అబ్దుల్ వహీద్ : 44, 45 సెక్షన్లను సవరించడం లేనట్లయితే మాయిబా వేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరామమూర్తి : అధ్యక్షా, 44 సంఖ్యగల సవరణ మాయిదా వేయవలసిన అవసరంలేదు. ఎందుకరకే—representation ఇవ్వాలనే అంశం అందులో వదిలిలేదు. ఇది వేరొకనియోజనమును సంబంధించింది. Particular percentage of population వుంటే వాళ్ళనే Scheduled Tri-

bes కు representation యివ్వాలి. బిల్లులోవున్న విషయం అలా గాకుండా agency area అయితే చాలు—అక్కడ ప్రాతినిధ్యంయివ్వాలి అనేది నాసవరణ. కనుక దీనిని వాయిదా వేయవలసిన అవసరంలేదు.

మిస్టర్ స్పీకర్ : Scheduled Tribes, Seheduled Castes and women కు సంబంధించి లేపు consider చేద్దాం దానివలన నష్టమేమీలేదు.

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move :

"Delete the proviso to Clause 4 (1) (a) completely."

Mr. Speaker : All amendments to Clause 4 (1) (a) are postponed for tomorrow.

Sri G. Nageswara Rao (Razole) : Sir, I beg to move :

"For sub-clanse (1) (iii) (d) of clause 4, substitute the following:

'One representative of the elementary school teachers of the concerned block'."

Mr. Speaker : Amendment moved.

శ్రీ జి. నాగేశ్వరరావు : అధ్యక్షా, బిల్లులో యిద్దరు representatives ను కలెక్టరు nominate చేస్తాడని వున్నది. అయితే ఆ యిద్దరు representatives ఎవరు ? experienced persons అన్నారనుకోండి-కాని ఎవరినిచేస్తారో, వీమో తెలియదు, ఇందుకు నాసవరణను తెలియచేయుచున్నాను. పంచాయితీ సమితిలో ఒక ఎలిమెంటరీ స్కూలుటీచరుకు ప్రాతినిధ్యం యివ్వవలసిందిగా నా సవరణ. మూలు అందజేసిన కాగితాలలో 'ఇద్దరు' అని తప్పుగా పైపు అయినది. దానిని సవరించి 'ఒక ఎలిమెంటరీ స్కూలు టీచర్ను'గా సవరించవలసియున్నది. ఈ సవరణను మంత్రిగారు అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి : లేదు. ఇది nomination కాదు, co-option. పంతులుగారున్న ఆయనను తీసుకురమ్మనడం న్యాయంకాదు. రిసైర్ అయిన ప్రోపెసరో, లెక్చరరో, పంతులో అయితే వారివారి హక్కులమట్టి co-opt చేసుకోవచ్చు. కాని పరిస్థితులో వున్న పంతులును తీసుకొచ్చి పంచాయితీ సమితిలో పెట్టమనడం హాస్యాస్పదంగావుంది.

మిస్టర్ స్పీకర్ : మరి midwives and nurses సంగతేమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి: ఇంక nurses, జవానులు అంతా రావాలంటారు. బహుళా గౌరవసభ్యుల వుద్దేశం అదికాదనుకుంటాను.

Mr. Speaker: The question is:

"For sub-clause (1) (iii) (d) of clause 4, substitute the following:

'One representative of the elementary school teachers of the concerned block'."

The amendment was negatived.

Mr. Speaker: I adjourn the House to meet again at 8-30 a. m. on Monday the 10th August, 1959.

The House then adjourned till Half Past Eight of the Clock on Monday, the 10th August, 1959.